




తహసీల్దార్ల బదిలీలు

- ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన బదిలీలు
- తక్షణమే రిలీవింగ్ చేయాలని కలెక్టర్లకు సీసీఎల్ఏ ఆదేశం
- బదిలీపై వచ్చేవారిని విధుల్లోకి చేర్చుకుని పోస్టింగ్‌లు కల్పించాలి

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రస్తుతం పని చేస్తున్న జిల్లాలో మూడేళ్లుగా కొనసాగుతున్న తహసీల్దార్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం బదిలీ చేసింది. అలానే మాతృ జిల్లాకు చెందిన వారిని కూడా వేరే జిల్లాలో నియమించింది. ఉద్యోగ విరమణకు మరికొన్ని నెలలు మాత్రమే ఉన్న వారిని మాత్రం నిబంధనల మేరకు జిల్లాలోనే కొనసాగిస్తూ సీసీఎల్ఏ ఇన్‌చార్జి అధికారి ఏఎండీ ఇంతియాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఈ బదిలీలు జోన్-3 పరిధిలో జరిగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా తహసీల్దార్లను ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు, ఆ జిల్లాల తహసీల్దార్లను గుంటూరుకు బదిలీ చేశారు. ఆ విధంగా తహసీల్దార్ స్థాయి అధికారులు ఎల్ జానకిదేవి (కలెక్టరేట్), వీ కోటేశ్వరరావు(వెల్దుర్తి), జీ కేశవనారాయణ(కర్లపాలెం) ప్రస్తుత స్థానాలను నిలుపుకున్నారు. తహసీల్దార్లు పీ నగేష్(గుంటూరు తూర్పు), పీ రత్నం(పెదకాకాని), బొప్పరాజు వెంకటేశ్వర్లు(భూ సంస్కరణలు), ఎండీ అఫ్రషున్నిసా బేగం(రాజుపాలెం), డీ కవిత (బాపట్ల), ఎం ప్రమీల(నగరం) బాధ్యతలు చేపట్టి మూడేళ్ల లోపే కావడం వలన వీరిని అలానే కొనసాగించాల్సిందిగా ఆదేశాలు వెలువడ్డాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు తక్షణమే బదిలీ చేసిన తహసీల్దార్లను రిలీవింగ్ చేసి ట్రాన్స్‌ఫర్‌పై వచ్చేవారిని విధుల్లోకి చేర్చుకుని మండలాలు కేటాయించాల్సిందిగా సీసీఎల్ఏ ఆదేశించింది.

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ జిల్లా
ఫణీంద్రబాబు	తాడికొండ	బాపట్ల
శ్రీకాంత్	పొన్నూరు	ప్రకాశం
జీ సిద్ధార్థ	ప్రత్తిపాడు	ప్రకాశం
కే సాంబశివరావు	గుంటూరు పశ్చిమ	తిరుపతి
మెహబూబ్ సుభాని	పెదనందిపాడు	బాపట్ల
కే మల్లేశ్వరి	దుగ్గిరాల	బాపట్ల
జీ నాంచారయ్య	కొల్లిపర	తిరుపతి
డీ పద్మనాభుడు	ఫిరంగిపురం	ప్రకాశం
కే రవిబాబు	తెనాలి	నెల్లూరు
కే నాసరయ్య	వట్టిచెరుకూరు	బాపట్ల
కే శ్రీనివాసశర్మ	మేడికొండూరు	తిరుపతి
కే కల్యాణి	తుళ్లూరు	తిరుపతి
జే ప్రసాదరావు	కాకుమాను	ప్రకాశం
ఎం నాగిరెడ్డి	తాడేపల్లి	ప్రకాశం
కే చక్రవర్తి	పిడుగురాళ	ప్రకాశం
జీ కరుణకుమార్	దాచేపల్లి	తిరుపతి
ఎం డానియేల్	గురుజాల	ప్రకాశం
జీ రమేష్‌కుమార్	దుర్గి	ప్రకాశం
షేక్ మహ్మద్ హుస్సేన్	మాచర్ల	ప్రకాశం
బీవీఆర్‌సీహెచ్ ప్రసాద్	మాచవరం	తిరుపతి
కే పుల్లారావు	రెంటచింతల	తిరుపతి
జీ శ్రీనివాస్	కారంపూడి	తిరుపతి
ఎన్ దుర్గేశ్వరరావు	బెల్లంకొండ	నెల్లూరు
ఎస్ సురేష్	సత్తెనపల్లి	ప్రకాశం
జీ విజయశ్రీ	అమరావతి	ప్రకాశం
ఎం క్షమారాణి	పెదకూరపాడు	నెల్లూరు
ఎం భవానీశంకర్	ముప్పాళ్ల	ప్రకాశం
పీ సునీత	రొంపిచర్ల	నెల్లూరు,
కే నగేష్	ఈపూరు	నెల్లూరు
జీ సుజాత	చిలకలూరిపేట	ప్రకాశం
ఏవీ రమణ	నాదెండ్ల	నెల్లూరు
నాగమల్లేశ్వరరావు	యడ్లపాడు	నెల్లూరు
జే మధుబాబు	నూజెండ్ల	ప్రకాశం
బీ కిరణ్‌కుమార్	వినుకొండ	ప్రకాశం
సీహెచ్ రమాదేవి	అచ్చంపేట	నెల్లూరు
ఏవీ సుధాకర్	బొల్లాపల్లి	ప్రకాశం
టీ మస్తాన్ డీఏవో,	సత్తెనపల్లి	ప్రకాశం
ఆర్ యశోధ	పల్నాడు కలెక్టరేట్	ప్రకాశం
కే సుజాత	బాపట్ల కలెక్టరేట్	ప్రకాశం
పీ మెహర్‌కుమార్	అమర్తలూరు	బాపట్ల
డీ వెంకటేశ్వరరావు	భట్టిప్రోలు	బాపట్ల
బీ వెంకటేశ్వర్లు	చెరుకుపల్లి	నెల్లూరు
ఏ శ్రీనివాసరావు	కొల్లూరు	బాపట్ల
డీ మల్లికార్జునరావు	రేపల్లె	ప్రకాశం
కే రవికుమార్	చుండూరు	నెల్లూరు
డీ నాగరాజారావు	వేమూరు	తిరుపతి
సుశీల	కొరిశపాడు	నెల్లూరు
పీ సురేష్‌బాబు	మార్టూరు	నెల్లూరు
టీ రవి	ప్రకాశం	పల్నాడు
నారాయణరెడ్డి	ప్రకాశం	బాపట్ల
ఎస్ వెంకటేశ్వర్లు	ప్రకాశం	పల్నాడు
కేఎస్ఆర్ కృష్ణారావు	డీఏవో, ఒంగోలు	పల్నాడు
బీ జయవర్ధన్	కనిగిరి	పల్నాడు
పీ మధుసూదనరావు	చీమకుర్తి	గుంటూరు
ఎస్ ఉషారాణి	జరుగుమల్లి	పల్నాడు
పీ సింగారావు	కొండెపి	పల్నాడు
బీవీ రమణారావు	కొత్తపట్నం	పల్నాడు
ఎండీ నయీంఅహ్మద్	ముండ్లమూరు	పల్నాడు

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ జిల్లా
జీ రజనికుమారి	మద్దిపాడు	పల్నాడు
సీహెచ్ ఉష	సింగరాయకొండ	పల్నాడు
కే సంజీవరావు	టంగుటూరు	నెల్లూరు
కే వెంకటేశ్వరరావు	దర్శి	గుంటూరు
ఎం సువర్ణ	దొనకొండ	పల్నాడు
వీ పుల్లారావు	హెచ్‌ఎంపాడు	బాపట్ల
ఎల్ లక్ష్మీనారాయణ	కనిగిరి	పల్నాడు
ఎం జ్వాల నరసింహం	కురిచేడు	పల్నాడు
ఎం హరిబాబు	మర్రిపూడి	పల్నాడు
కే ప్రవీణ్‌కుమార్	పీసీపల్లి	పల్నాడు
అశోక్‌కుమార్‌రెడ్డి	పొదిలి	పల్నాడు
ఎం శ్రావణ్‌కుమార్	పొన్నలూరు	బాపట్ల
ఎన్ వాసు	వెలిగొండ	నెల్లూరు
డీవీబీ వరకుమార్	బెస్తవారిపేట	పల్నాడు
పీ శైలేంద్రకఉమార్	కంభం	నెల్లూరు
డీ సీతారామయ్య	గిద్దలూరు	బాపట్ల
జీ రమాదేవి	కొమరోలు	నెల్లూరు
డీ మంజునాథరెడ్డి	మార్కాపురం	పల్నాడు
వీ కిరణ్	త్రిపురాంతకం	బాపట్ల
కే రవీంద్రరెడ్డి	యర్రగొండపాలెం	గుంటూరు
జీ దిలీప్‌కుమార్	రాచర్ల	పల్నాడు
జే ప్రభాకరరావు	చీరాల	పల్నాడు
ఎస్ వెంకటరత్నం	కారంచేడు	నెల్లూరు
పీ బ్రహ్మయ్య	ఇంకొల్లు	పల్నాడు
పీ పార్వతి	చినగంజాం	గుంటూరు
కే రవిబాబు	బల్లికురవ	గుంటూరు
ఆర్ బ్రహ్మయ్య	ఉలవపాడు	బాపట్ల
టీ శ్రీనివాసులు	కందుకూరు డీఏవో	గుంటూరు
షేక్ మహ్మద్ హుస్సేన్	కావలి డీఏవో	పల్నాడు
ఎస్ రామ్మోహన్‌రావు	దుత్తలూరు	పల్నాడు
కే నెహ్రూబాబు	నిజాంపట్నం	నెల్లూరు
కే చంద్రశేఖర్	అల్లూరు	పల్నాడు
డీ శ్రీరామకృష్ణ	కలిగిరి	పల్నాడు
వెంకటరమణరావు	జలదంకి	పల్నాడు
వై నాగరాజు	సంగం	బాపట్ల
పీ లక్ష్మీనరసింహం	అనుమసముద్రంపేట	పల్నాడు
చొప్పా రవీంద్రబాబు	వింజమూరు	బాపట్ల
ఎస్ శ్రీనివాసులురెడ్డి	ఉదయగిరి	గుంటూరు
ఏ నిర్మలానందబాబా	నెల్లూరు అర్బన్	బాపట్ల
సీహెచ్ సుబ్బయ్య	ఇందుకూరుపేట	బాపట్ల
ఈ రమాదేవి	కొడవలూరు	గుంటూరు
వీ సుధీర్	బుచ్చిరెడ్డిపాలెం	గుంటూరు
ఎన్ శ్రీనివాసులు	సైదాపురం	గుంటూరు
ఐ మునిలక్ష్మి	చిల్లకూరు	బాపట్ల
ఎన్ మస్తానయ్య	చిట్టమూరు	గుంటూరు
కే జయజయరావు	తడ	గుంటూరు
కే రాజ్యలక్ష్మి	నెల్లూరు	గుంటూరు
సూర్యనారాయణసింగ్	గిద్దలూరు	గుంటూరు
షేక్ షఫీమాలిక్	నెల్లూరు ఏవో	గుంటూరు
టీ విజయకుమార్	నెల్లూరు కలెక్టరేట్	గుంటూరు
జీ రాఘవేంద్రరావు	నెల్లూరు కలెక్టరేట్	గుంటూరు
పీ శాంతకుమారి	నెల్లూరు కలెక్టరేట్	గుంటూరు
పీ శ్యామలమ్మ	నెల్లూరు కలెక్టరేట్	బాపట్ల
కే స్ఫూర్తి	నెల్లూరు కలెక్టరేట్	బాపట్ల
పీ విజయకుమార్	నెల్లూరు	బాపట్ల
ఎం సుభద్ర డీఏవో,	ఆత్మకూరు	బాపట్ల
పీ అనురాధ	ఎల్ఏ కేఆర్‌టీపీఎస్	బాపట్ల
పీ గీతావాణి	డీఏఈవో సూళ్లూరుపేట	పల్నాడు

వంటోళ్లే వార్డెన్లు



వంట పని చేసే వారే వార్డెన్లు..
కొన్నేళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులే దిక్కు.. ఇష్టారీతిన నియామకాలు..

బదిలీలు.. బిల్లుల డ్రా.. ఒక పద్ధతి లేకుండా గిరిజన వసతిగృహాల్లో పరిస్థితి ఇష్టారాజ్యంగా ఉంది. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకుంటున్న గిరిజన విద్యార్థుల సంక్షేమంపై దృష్టి సారించాల్సిన గిరిజన సంక్షేమ శాఖ అదేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. అందినకాడికి దోచుకునే కేంద్రాలుగా గిరిజన హాస్టళ్లను అధికారులు చూస్తోన్నారన్న విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. రెగ్యులర్ నియామకాలు జరపకుండా ఖాళీలు చూపిస్తే ఉద్యోగులు వస్తారని కాంట్రాక్టు ఉద్యోగులతో పలు హాస్టళ్లను నడుపుతుండటంపై కూడా పలు ఆరోపణలున్నాయి. ఏకంగా ఏసీబీ అధికారులు దాడులు చేసి అవినీతి, అక్రమాలను గుర్తించినా సంబంధిత అధికారులపై చర్యలు లేవంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

- గిరిజన హాస్టళ్లలో ఇష్టారాజ్యం
- అక్రమ నియామకాలు.. అడ్డదిడ్డంగా బదిలీలు
- ఖాళీలు చూపకుండా కాంట్రాక్టు ఉద్యోగులతో సరి
- లేని విద్యార్థులను ఉన్నట్లు చూపించి బిల్లులు డ్రా
- ఏసీబీ దాడులు జరిగినా చర్యలు శూన్యం

గుంటూరు సిటీ, జనవరి 31:

నేను గుంటూరు హాస్టల్లో లేను. అయినా అక్కడ ఉంటున్నట్లు రికార్డుల్లో చూపి డబ్బులు డ్రా చేస్తున్నారు.
- ముడవత్ హనుమానాయక్, బాణవత్ శంకర్‌నాయక్

తెనాలిలోని గిరిజన వసతి గృహానికి మా దుకాణం నుంచి సరుకులు పంపలేదు. నేను ఎలాంటి సరుకులను ఆ హాస్టల్‌కి విక్రయించలేదు.
- గుంటూరు కలెక్టర్‌కి బెల్లంకొండలోని ఓ దుకాణ యజమాని నివేదన

ఇలాంటి వెలుగుచూసిన ఎన్నో అక్రమాలు, అవినీతి చర్యలతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ గోల్డ్‌మెడల్ సాధించింది. అడిగినంత ముట్టజెబితే చాలు వంట మాస్టర్లు, కమాటీలు కూడా వార్డెన్లు అవుతున్నారు. అడిగే వారు లేరన్నట్లు చెలరేగి పోతున్న కొందరు అధికారులు ఎవరి అనుమతి లేకుండానే ఉద్యోగాలు (అవుట్‌సోర్సింగ్) ఇచ్చేస్తున్నారు. ఉద్యోగుల బదిలీల్లో నిబంధనలకు పూర్తిగా నీళ్లొదిలి అక్రమాలకు తెరలేపారు. ఎప్పుడో చదువుకుని వెళ్లిపోయిన విద్యార్థుల పేర్లు ఇప్పటికీ అటెండెన్స్ రిజిస్టర్‌లో చూపించి లక్షల రూపాయలు నిధులు డ్రా చేస్తున్నా పట్టించుకునే నాధుడు లేడు. ఇటువంటి ఉద్యోగులను చివరకు ఏసీబీ పట్టుకుని కేస్ రిజిస్టర్ చేసిన తర్వాత కూడా వారిపై ఏవిధమైన చర్యలు చెప్పట్టకపోవటం గమనార్హం. వాస్తవానికి వార్డెన్ ఉద్యోగం కోసం కొన్ని అర్హతలు నిర్ణయించారు. గిరిజన సంక్షేమ శాఖలో అవేవీ లేకుండానే కొందరు కేర్‌టేకర్ పేరుతో వార్డెన్లుగా చెలామణి అవుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నాగార్జున సాగర్, బాపట్ల, నరసరావుపేట, వినుకొండ తదితర ప్రాంతాల్లోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో కేర్ టేకర్లు ఉన్నారు. వారి పర్య వేక్షణలోనే ఆ వసతి గృహాలు నడుస్తున్నాయి. వీరంతా గతంలో ఆయా ప్రాంతాల్లో కమాటీలు, వాచ్‌మన్లు, వంటవారిగా పనిచేసిన వాళ్లే. కొంత భాగం వారికి ఉద్యోగోన్నతులు ఇ వ్వాల్సి ఉన్నా తగిన అర్హ తలు కూడా ఉండాలి. అయితే తగిన అర్హతలు లేకుండానే అడ్డదారిలో కొందరికి ఉద్యోగో న్నతలు ఇచ్చి, వసతి గృహాలు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. రెగ్యులర్ ఖాళీలు చూపిస్తే ప్రభుత్వం నియామకాలు చేపట్టిన ప్పుడు కొత్త వారు వచ్చే అవకాశం ఉంది. ఆ పని చేయకపోవడంతో చిలకలూరిపేట, పిడుగురాళ్ల, ఈపూరు తదితర ప్రాంతాల్లో దశాబ్దకాలంగా కాంట్రాక్టు ఉద్యోగులే వార్డెన్లుగా ఉంటున్నారు. వీటి వెనుక ఉన్నతాధికారుల లాభాపేక్ష ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం రెన్యూవల్ పేరుతో ఒక్కొక్కరు రూ.లక్ష వరకు ముట్టచెపుతు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి బదిలీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన గుంటూరులో జరగాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా నరసరావుపేటలో జరపడంపై సీఐడీకి ఫిర్యాదులు వెళ్లాయి. అక్కడ చక్రం తిప్పిన ఓ అధికారి కొందరు ఉద్యోగులను వారు కోరుకున్న చోటకి బదిలీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు ఉద్యోగులు జీతాలు ఒక చోట తీసుకుని, ఉద్యోగం మరొక చోట చేస్తుండటం వివాదాస్పదమైంది. గిరిజన సంక్షేమ శాఖలో కొన్ని ఉద్యోగాలు భర్తీ ప్రక్రి య వివాదాస్పదమైంది. సాధారణం గా ఉద్యోగాల భర్తీకి ఉమ్మడి జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వాలి. ఉమ్మడి జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండానే పల్నాడులో ఇద్దర్ని ఉపాధ్యాయు లుగా, ఇద్దర్ని వంట వారిగా నియమించారు. ఇవన్నీ అక్కడి గిరిజన సంక్షేమశాఖాధికారి ఆధ్వర్యంలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గుంటూరులోని గిరిజన హాస్టల్లో తాను లేనప్పటికీ ఉంటున్నట్లు రికార్డుల్లో చూపించి డబ్బులు డ్రా చేస్తున్నారని ముడవత్ హనుమానాయక్ అనే డిగ్రీ విద్యార్థి ఈ నెల 11న జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. బాణవత్ శంకర్ నాయక్ అనే మరో విద్యార్థి కూడా ఇదేవిధంగా ఫిర్యాదు చేశాడు. గుంటూరులోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహంపై ఏసీబీ అధికారులు 2023 జూలై 7న దాడులు నిర్వ హించారు. అక్కడ విద్యా ర్థులు లేకుండానే ఉన్న ట్లు రికార్డుల్లో చూపించి లక్షల రూపాయల నిధు లు డ్రా చేసినట్లు గుర్తించారు. అయినా వార్డెన్‌పై కేసు కూడా నమోదు చేశారు. ఇదే విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ కూడా నిర్ధారించింది. అయితే ఓ వైసీపీ నేత చెప్పాడని సదరు వార్డెన్‌పై ఇంతవరకు ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. ఇదే అధికారి సత్తెనపల్లి, తెనాలి వార్డెన్‌గా పని చేసిన సమయంలో కూడా తాను లేని కాలానికి నిధులు డ్రా చేశారన్న అభియోగాలు ఉన్నాయి. తెనాలి వసతి గృహానికి బెల్లంకొండ నుంచి సరుకులు తీసుకువెళ్లినట్లు తప్పుడు బిల్లులు చూపించి నిధులు డ్రా చేశారన్న ఆరోపణలున్నాయి. సదరు దుకాణ యజమాని తాను తెనాలి గిరిజన హాస్టల్‌కి ఏవిధమైన సరుకులు అమ్మలేదని రాత పూర్వకంగా అధికారులకు తెలిపారు. తాజాగా ఇదే విషయాన్ని గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి గిరిజన నేతలు తీసుకువెళ్లారు. సదరు వార్డెన్‌ను సస్పెండ్ చెయ్యాలని కలెక్టర్ ఆదేశించినా అవేమి జరగలేదు.

> గుంటూరులోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థులు లేకుండానే ఉన్నారని చూపుతున్నారు. ఆయా విద్యార్థుల పేరుతో బిల్లులు డ్రా చేశారు. వార్డెన్‌పై కేసు కూడా నమోదు చేసి చర్యలు తీసు కోవాలి.
> - ఏసీబీ అధికారులు



ఎవరీ పెమ్మసాని?

- గుంటూరు ఎంపీ సీటు ఆయనకేనని ప్రచారం
- ఆయన ఎవరంటూ టీడీపీ కార్యకర్తలు విస్మయం
- గతంలోనూ వచ్చి.. సీటు లేదనగానే వెళ్లిపోయిన వైనం
- గెలిచినా ఓడినా అండగా ఉండే నేత కావాలనే పలువురి భావన
- అందుబాటులో ఉండలేకపోతున్నాననే వైదొలగిన జయదేవ్

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఎన్ఆర్ఐ పెమ్మసాని చంద్రశేఖర్.. గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఖరారు.. అన్న ప్రచారంతో ఎవరీ పెమ్మసాని అంటూ వాకబు అటు నాయకులు.. ఇటు కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. రెండు రోజులు క్రితం అమెరికా నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న పెమ్మసాని గుంటూరు ఎంపీ సీటు తనకే ఖరారైందని సన్నిహితులకు చెప్పినట్లు సమాచారం. తెనాలి ప్రాంతంలోని బుర్రిపాలెం పెమ్మసాని స్వగ్రామం. అయితే ప్రస్తుతం ఆ గ్రామంతో ఆయనకు అంతగా దగ్గర సంబంధాలు లేవని సమాచారం. ఆచార్య ఎన్‌జీ రంగా వంటి హేమాహేమీలు ప్రాతినిధ్యం వహించిన గుంటూరు లోక్‌సభ స్థానంపై ఇప్పుడు పలువురు ఆశలు పెట్టుకుని సీటు కోసం పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో పెమ్మసాని పేరు ఖరారైందనే ప్రచారంతో కార్యకర్తలు విస్మయం చెందుతున్నారు. ఆఖరికి ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన టీడీపీ నేతలు సైతం ఎవరీ పెమ్మసాని అంటూ వాకబు చేస్తున్నారు.

2014 ఎన్నికల సమయంలోనూ..

2014 ఎన్నికల సమయంలో కూడా పెమ్మసాని హఠాత్తుగా అమెరికా నుంచి నరసరావుపేటలో అడుగు పెట్టి సీటు తనదేనని ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఆ ప్రాంత ప్రజలకు కూడా అప్పటి వరకు ఆయన ఎవరో తెలియదు. ఎవరా ఇతను అని వాకబు చేసుకునే లోగానే ఆ సీటు రాయపాటి సాంబశివరావుకు ఖరారు కావడంతో పెమ్మసాని అమెరికాకు వెళ్లిపోయారు. 2019 ఎన్నికల సమయంలో కూడా పెమ్మసాని పత్తా లేరు. ఆ సమయంలో ఎన్నికల నాటికి టీడీపీ వ్యతిరేక వాతావరణం ఉందని ముందస్తుగానే గమనించడంతో టిక్కెట్ కోసం ప్రయత్నించిన దాఖలాలు లేవు. ఇప్పుడు జయదేవ్ నిష్క్రమణతో గుంటూరు సీటు బంపర్ ఆఫర్‌గా భావించి పై స్థాయిలో అమెరికా నుంచే ప్రయత్నాలు చేసి సీటు తనకే ఇస్తారనే ఆశతో తిరిగి రాష్ట్రంలో అడుగుపెట్టారు. కాగా పెమ్మసాని పేరు ప్రచారంలోకి రావడంతోనే పార్టీ కోసం కష్టించి పనిచేసే సీనియర్ కేడర్ కొంత అసహనానికి గురవుతున్నారు. ఈ ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైసీపీ నేతల నుంచి ఎన్నో కష్టాలు, నష్టాలు దాడులకు గురైన పట్టించుకున్న వారిని పరిగణలోకి తీసుకుని సీటు ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ హయాంలో టీడీపీకి చెందిన సీనియర్ నేతలకు మొదలు, సామాన్య కార్యకర్తలు సైతం ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. కష్టకాలంలో పార్టీ కోసం ఎంతో మంది నిస్వార్థంగా స్థానికంగా ఉండి అండగా ఉండటమే కాకుండా కోట్లాది రూపాయలు ఖర్చు చేసుకున్నారు. అలా ఇక్కడే ఉండి పనిచేసిన వారిలో ఎన్ఆర్ఐలు కూడా ఉన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న జయదేవ్ పార్లమెంటు సమావేశాల్లో క్రియాశీలక పాత్ర వహించినప్పటికీ స్థానికంగా అండగా నిలవలేక పోయారనే భావన ఉంది. అటువంటిది ఇప్పుడు కూడా గెలిచినా, ఓడినా అందుబాటులో ఉండే పరిస్థితి లేని వారికి సీటు ఇవ్వటం తగదనే వాదన వినిపిస్తున్నారు.



గల్లా తప్పుకోవడంతో పలువురు పోటీ..

గత రెండు పర్యాయాలుగా ఇక్కడ నుంచి గెలుపొందిన సిట్టింగ్ ఎంపీ గల్లా జయదేవ్ క్రియాశీలక రాజకీయాలకు గుడ్‌బై చెప్పటంతో ఖాళీ ఏర్పడింది. 2014లో అనూహ్యంగా గుంటూరు బరి నుంచి దిగిన గల్లా జయదేవ్ విజయం సాధించారు. 2019లో తిరిగి ఎన్నికల బరిలో దిగి వైసీపీ గాలిలో సైతం విజయ బావుటా ఎగురవేశారు. విశేషమేమిటంటే లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను ఆరు అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు గెలుపొందినా ఎంపీగా మాత్రం జయదేవ్ గెలిచి ఊహించని విజయాన్ని సాధించారు. అయితే జయదేవ్ మరోసారి గెలిచే అవకాశమున్నా సీటు వదులుకోవడానికి వేర్వేరు కారణాలున్నప్పటికీ. ప్రధాన కారణం గెలిపించిన ప్రజలకు అందుబాటులో లేకుండా ఉండాల్సిన పరిస్థితులు వ్యాపార రీత్యా నెలకొనడమే. అదేవిధంగా వ్యాపారానికి పూర్తి న్యాయం చేయలేకపోతున్నానని భావన కలగటం మూలంగానే రాజకీయాల నుంచి ఆయన తప్పుకున్నారు. దీంతో రాష్ట్రంలో ఏ పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీ పడనంతగా ఆశావహులు రంగంలోకి దిగి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నియోజకవర్గానికి చెందిన ఇంత డిమాండ్ ఉండడానికి ప్రధాన కారణం గత ఎన్నికల్లో టీడీపీ చవిచూసిన ఘన విజయమే అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో పలువురు పేర్లు తెరపైకి వచ్చాయి.

వైసీపీలో ముసలం

- ప్రత్తిపాడుపై మాజీ మంత్రి రావెల కన్ను
- టిక్కెట్ ప్రయత్నాల్లో మాజీ ఐఆర్ఎస్ విల్సన్‌బాబు
- బలసానికి దూరంగా ఓ సామాజికవర్గం

ప్రత్తిపాడు, జనవరి 31: వైసీపీ గూటికి ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు చేరారు. నియోజకవర్గానికి చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి చుక్కా విల్సన్‌బాబు కూడా వైసీపీ కండువా కప్పుకున్నారు. వీరిద్దరూ ప్రత్తిపాడు సీటుపై కన్నేశారు. దీంతో వైసీపీలో ముసలం మొదలైంది. ఇప్పటికే విజయవాడకు చెందిన బలసాని కిరణ్‌కుమార్‌ను ప్రత్తిపాడు సమన్వయకర్తగా వైసీపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఆయనకు స్థానిక నాయకుల నుంచి అంతగా సహకారం అందడంలేదు. విల్సన్‌బాబు టిక్కెట్ కోసం కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తన సామాజికవర్గం నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసి మంతనాలు చేశారు. ఈ క్రమంలోనే టిక్కెట్ ఆశిస్తూ రావెల కూడా భారీగానే పావులు కదిపారు. ఎవరికి వారు తీవ్ర స్థాయిలో తమ పట్టుకోసం పాకులాడుతుండటంతో గ్రూపులు ఒక్క సారిగా బయటకు వస్తున్నాయి. బలసాని చేపట్టే కార్యక్రమాలకు కొన్ని బలమైన వర్గాల నుంచి స్పందన కనిపించని పరిస్థితులున్నాయి. సమన్వయకర్తగా నియమితులైన బలసానే ఎన్నికల్లో పోటీ చేస్తారనే నమ్మకం కార్యకర్తల్లో లేదు. వైసీపీ బస్సుయాత్ర ఇంతవరకు నిర్వహించక పోవడమే ఇందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయం.

ఆ వర్గం పూర్తిగా దూరం

తాడికొండపై దృష్టి పెట్టిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తొలుత రావెలను జగన్ వద్దకు తీసుకెళ్లినట్లు ప్రచారం జరిగింది. అయితే అనుకోకుండా బలసాని పేరు తెరపైకి వచ్చి తొలి జాబితాలోనే ఆయన పేరు ప్రకటించారు. అయితే ఓ సామాజిక వర్గం ఆయనకు దూరంగా ఉంటూ వస్తుంది. ఈ క్రమంలోనే బలసానికి వ్యతిరేకంగా ఆ వర్గం సమావేశం కూడా ఏర్పాటు చేసింది. దీని వెనుక ప్రత్తిపాడు నుంచి టిక్కెట్ ఆశిస్తున్న వారున్నట్లు ప్రచారం జరిగింది. సుచరిత నుంచి బలసానికి సహకారం అందడం లేదని, ఈ క్రమంలోనే ఆమెకు అనుకూలంగా ఉండే వారు తనకు సహకారం అందించడం లేదని బలసాని భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో రావెల గుంటూరులో ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లిన నాయకులు బలసానితో అంటీముట్టనట్లుగా ఉన్నారు. ఇటీవల ప్రత్తిపాడు వచ్చిన బలసాని రావెలతో టచ్‌లో ఉన్న వారిని ఉద్దేశించి వెటకారంగా మాట్లాడారు. ఈ పరిస్థితుల్లో ప్రత్తిపాడు నాయకుల మధ్య రణరంగం సృష్టించే విధంగా మారింది.

సర్వర్ డౌన్.. రిజిస్ట్రేషన్లకు అంతరాయం

- రెండు రోజులుగా సరిగా జరగని వైనం
- పేదలందరికీ ఇళ్లు రిజిస్ట్రేషన్స్ లోడ్.. మొరాయిస్తున్న సర్వర్
- ఇబ్బందులు పడుతున్న క్రయవిక్రయదారులు

7లో..

విద్యుత్ టారిఫ్‌లపై ముగిసిన

ఏపీఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణ

గుంటూరు, జనవరి 31: 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన డిస్కమ్స్ వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలతోపాటు 5వ నియంత్రణ కాలం మొత్తానికి ఎస్ఎల్‌డీసీ వ్యాపారానికిగాను సమగ్ర ఆదాయ అవసరాలు, సీలింగ్ ధరలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) చేపట్టిన బహిరంగ ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. విశాఖపట్నం నుంచి ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి నేతృత్వంలో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమం సర్కిల్ కార్యాలయాలతో పాటు డివిజనల్ కార్యాలయాల్లోనూ నిర్వహించారు. గుంటూరు సంగడిగుంట విద్యుత్‌భవన్‌లోని స్కాడా భవనంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ ఆవుల మురళీకృష్ణయాదవ్, ఎస్ఏవో పాశం రామిరెడ్డి ఇతర అధికారులు హాజరయ్యారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వీడియోకాన్ఫరెన్స్ జరిగింది. కాగా ఈ సమావేశానికి వినియోగదారుల నుంచి ఆశించిన స్పందన కనిపించలేదు.

సీఆర్‌డీఏ సర్కిల్ కార్యాలయంలోనూ...

తుళ్ళూరులోనున్న సీఆర్‌డీఏ సర్కిల్ కార్యాలయంలోనూ ఏపీఈఆర్‌సీ చేపట్టిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ముగిసింది. ఇక్కడ సర్కిల్ కార్యాలయంలో ఆపరేషన్ ఎస్ఈ ప్రత్తిపాటి విజయ్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు.



రోడ్డుపై భారీగా బాణాసంచా పేల్చుతున్న వైసీపీ శ్రేణులు

ఆసరా.. రభస..

- భారీ ఎత్తున బాణాసంచా పేలుళ్లు
- డ్వాక్రా మహిళల చెవులకు చిల్లు.. సభ నుంచి పరుగులు
- రోడ్డు ఆక్రమించి సభ ఏర్పాటు.. ప్రజలకు తప్పని ట్రాఫిక్ కష్టాలు

గురజాలటౌన్, జనవరి 31: గురజాల పట్టణానికి మళ్లీ దీపావళి పండుగ వచ్చిందేమోనని పట్టణ ప్రజలు అవాక్కయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యాన పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం వైఎస్ఆర్ ఆసరా సభ బాణాసంచా రబసను సృష్టించింది. సభ ప్రారంభం ముందు నుంచి పూర్తయ్యే వరకు బాణా సంచా పేలుస్తూనే ఉన్నారు. సభ వద్దకు వచ్చిన డ్వాక్రా మహిళల చెవులకు చిల్లులు పడేలా శబ్దాలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇవేకాక భారీ స్థాయిలో డీజే, మైకులు శబ్దాలు భారీగా పెంచడంతో అసహనానికి గురయ్యారు. సభకు పొదుపు సంఘాల మహిళలు వెలుగు, మెప్మా సిబ్బంది తరలించారు. శబ్దాలు భరించలేక మహిళలు సభలో మహేశ్వరరెడ్డి మాట్లాడుతుండగానే లేచి బయటకువెళ్లారు. ఇదిగమనించిన ఎమ్మెల్యే కాసు భోజనాలు ఉన్నాయని చెప్తున్నప్పటికీ మహిళలు వినిపించుకోకుండా వెళ్లిపోయారు సభను ఆర్డీవో కార్యాలయం ముందు నడిరోడ్డుపై ఏర్పాటు చేయడంతో రోడ్డులో సగ భాగం పూర్తిగా మూసివేశారు. దీంతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పలేదు.

వైసీపీ.. ఓ దొంగల ముఠా పార్టీ

- ఓటర్ల జాబితాలోనూ వైసీపీ దొంగలు
- శ్రుతిమించుతున్న అరాచకాలు, దౌర్జన్యాలు
- తిరగబడాలంటే క్షణం పట్టదు..
- టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలి
- టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

అచ్చంపేట, జనవరి 31 : రాష్ట్రంలోని ఇసుక, మద్యం, ఓట్లుపై వైసీపీ దొంగలు పడ్డారని టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు చేశారు. బుధవారం పల్నాడుజిల్లా అచ్చంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ ఓ దొంగల ముఠా పార్టీ అని, ఆ పార్టీ నేతలంతా వీరికి పందలేనని దుయ్యబట్టారు. అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలోని సహజ వనరులను లూటీ చేయటమే వారి పనిగా మారిందని, ఒక్క ఇసుకను కొల్లగొట్టడం ద్వారానే రూ. కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. అలాగే మద్యాన్ని రాష్ట్ర ప్రధాన ఆదాయ వనరుగా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సీఎం జగన్‌రెడ్డి తనదైన నాశికరం మద్యం బ్రాండ్లను ప్రభుత్వ మద్యంషాపుల్లో విక్రయిస్తూ సామాన్య, పేద ప్రజల ప్రాణాలను బలిగొంటున్నాడని, రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సీఎం జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతాడని నిలదీశారు. ఒక సంవత్సర కాలంగా ఓటర్ల జాబితాపై సీఎం జగన్‌రెడ్డి కన్ను పడిందన్నారు. ఈ దఫా ఎలాగైనా గెలవాలన్న కుతంత్రంతోనే ఓటర్ల జాబితాలోనూ అవకతవకలకు తెరలేపాడని ఆరోపించారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేసి ఓట్లు అడగాలి, కానీ వైసీపీ ప్రభుత్వం దొంగ ఓట్లపై ఆధారపడిందని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ గెలవదనే భావనలోకి వెళ్ళిన ఆ పార్టీ నేతలు అన్నింటా అక్రమాలకు పాల్పడుతూ అరాచకాలకు, అల్లర్లకు పూనుకుంటున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలోనే టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలని కన్నా సూచించారు. తిరగబడాలంటే క్షణం పట్టదని, ఇలాంటివి ఎన్నో సంవత్సరాలుగా చూస్తున్నానని, వైసీపీ దొంగలముఠాను శాశ్వతంగా ఇంటికి పంపాలని, ఆ బాధ్యతను ప్రజలే తీసుకుంటారని కన్నా లక్ష్మీనారాయణ టీడీపీ శ్రేణులకు సూచించారు.

పాలనంతా ఆ నలుగురి చేతుల్లోనే..

- ఇదేనా సామాజిక న్యాయం ?
- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి అర్బన్, జనవరి 31 : సామాజిక న్యాయం గురించి పదే పదే ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన పాలనను సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులలో పెట్టారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విమర్శించారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, మాజీ సీఎం చంద్రబాబునాయుడు సభలకు భారీగా జనం తరలి వస్తుంటే పరదాల మాటున తిరిగే ముఖ్యమంత్రి ఫ్యాషన్ షోలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక పేదల స్థితిగతులు మారాయని గుండెలపై చేయి వేసుకుని చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ చేత్తో పథకాలు ఇచ్చి ధరలు పెంచి మరో చేత్తో ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని, గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని పక్కన పెట్టడంతో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లేలా చేశారని ఆరోపించారు. మద్యం నిషేధం తెస్తామని చెప్పి విచ్చలవిడిగా మద్యం, మత్తు పదార్థాలు దొరికేలా చేశారని, ఎన్నో రెట్ల రేట్లు పెంచి మద్యం ద్వారా భారీ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ప్రభుత్వ మద్యం తాగిన వారంతా అనారోగ్యం పాలయ్యారని ఆరోపించారు. ఏ వర్గాన్ని, ఏ ప్రాంతాన్ని వదలకుండా మోసం చేసిన వైసీపీ నాయకులు అన్ని వనరులను దోచుకున్నారని, ఎన్నికలు సమీపించడంతో పార్టీలో ఉన్న వారంతా బయటకు పోతూ ఉంటే ఎలా వ్యవహరించారో అర్థం అవుతుందన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా వైసీపీ పాలనలో మరేం లేదని, చరిత్రహీనులుగా జగన్ మిగిలిపోయారని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు పెండేల వెంకట్రావు, షేక్ ఖలీల్, జొన్నాదుల మహేష్, త్రిమూర్తి, పిన్నారావు, డాక్టర్ శేషగిరిరావు, తాడిబోయిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషనా.. వైసీపీ కార్యాలయమా ?

- టీడీపీ ఫ్లెక్సీల చింపి వేసిన గుర్తుతెలియని దుండగులు
- టీడీపీ నేతలనే అదుపులోకి తీసుకున్న పోలీసులు

కారంపూడి, జనవరి 31: పోలీస్ స్టేషనా.. వైసీపీ కార్యాలయమా అన్నట్లు మండల కేంద్రమైన కారంపూడి పోలీస్‌స్టేషన్ తయారైందని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. మండలంలోని గాదెవారిపల్లెలో మంగళవారం రాత్రి టీడీపీ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారు. అయితే పోలీసులు ఇందుకు సంబంధించి టీడీపీకి చెందిన ఆరుగురిని బుధవారం స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. దీనిపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ ఫ్లెక్సీని తగులబెట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా తమ పార్టీ నేతలను అదుపులోకి తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే సమాధానం చెప్పే వారే కరువయ్యారన్నారు. పోలీస్‌స్టేషన్ వైసీపీ కార్యాలయంగా మారిందని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గురజాలలో వైసీపీ నేత కిడ్నాప్ ?

- పోలీసులే ఎత్తుకెళ్లి వివిధ స్టేషన్ల చుట్టూ తిప్పిన వైనం..

పిడుగురాళ్ల, జనవరి 31, పల్నాడుజిల్లా గురజాల నియోజకవర్గంలోని, గురజాల నగర పంచాయతీ 12 వార్డు వైసీపీ కౌన్సిలర్ మహంకాళి అనిత భర్త నీలం రాజును బుధవారం పోలీసులు బలవంతంగా తీసుకు వెళ్లారని కుటుంబ సభ్యులకు ఆరోపించారు. వారు తెలిపిన సమాచారం మేరకు.. బుధవారం నీలంరాజును పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి మాచవరం పోలీస్ స్టేషన్‌లో రాత్రి వరకు ఉంచారన్నారు. అయితే నీలం రాజు భార్య తన భర్త ఆచూకీ కోసం పోలీసులను ఎంత అడిగినా ఎవ్వరూ సమాధానం చెప్పలేదని అన్నారు. దీంతో తామే వివిధ పోలీసు స్టేషన్లలో వాకబు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా పోలీసులను వాకబు చేయగా సమాధానం తెలియరాలేదన్నారు. ఎంత ప్రయత్నించినప్పటికీ పోలీసులు మాత్రం నీలం రాజు తమ అదుపులో ఉన్నాడన్న విషయాన్ని బయటకు చెప్పడంలేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే.. జనవరి 23న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీకి రాజీనామా చేశారు. ఎంపీకి మద్దతుగా వైసీపీ కౌన్సిలర్ మహంకాళి అనిత భర్త నీలం రాజు కూడా వైసీపీ పార్టీకి రాజీనామాచేసి ఎంపీని కలిసివచ్చాడు. అంతకుముందే కొన్నినెలల క్రితం గురజాలలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా మహంకాళి నీలం రాజు కొన్ని ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వాటిల్లో గురజాల వైసీపీకి చెందిన కొందరి ఫోటోలు లేకపోవడంతో ఆ ఫ్లెక్సీలను వైసీపీ శ్రేణులు తొలగించారు. అప్పటి నుంచి రాజు వైసీపీ కార్యక్రమలకు దూరంగా ఉంటున్నాడు. అనంతరం వైసీపీకి రాజు రాజీనామా చేశారు. ఇప్పుడు ఈ కిడ్నాప్? వ్యవహారం గురజాలలో కలకలం సృష్టిస్తోంది.

పత్తి కొనుగోళ్ల నిలుపుదలపై

వదంతులు నమ్మవద్దు

- కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుంటూరు బీ.ఎం.

గుంటూరు సిటీ, జనవరి 31: జనవరి తర్వాత సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు వస్తున్న వదంతులు రైతులు నమ్మవద్దని గుంటూరు బ్రాంచ్ మేనేజర్ (బీ.ఎం) బుధవారం విజ్ఞప్తి చేశారు. సీసీఐ సెంట్రల్ నోడల్ ఏజెన్సీగా ప్రస్తుత సీజన్‌లో పత్తికి సంబంధించి కనీస మద్దతు ధర కార్యకలాపాలను చేపట్టిందని తెలిపారు. సమీపంలోని కొనుగోలు కేంద్రంలో సీసీఐ మద్దతుధర వివరాలను రైతులు తెలుసుకోవచ్చునని తెలిపారు. రేట్లు మొదలైన సమాచారం కోసం రైతులు సీసీఐ వెబ్‌సైట్ www.cotcorp.org.in ని సందర్శించాలని సూచించారు. సీసీఐ రైతుల నుంచి మంచి సగటు నాణ్యత గ్రేడ్ పత్తి సేకరణను కొనసాగిస్తుందని, రైతులు పంటను విక్రయించడంలో భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.



సీఈవోకు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న జడ్పీ అధికారులు

జడ్పీ సీఈవోగా వసంతరాయుడు

గుంటూరుసిటీ, జనవరి 31: గుంటూరుజిల్లా పరిషత్‌కు ఎట్టకేలకు శాశ్వత సీఈవో వచ్చారు. ఎస్పీబీఎస్ వసంత రాయుడు బుధవారం జడ్పీ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. గతంలో అమలా పురం ఆర్డీవోగావున్న ఆయనను గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో గా నియమిస్తూ గతేడాది అక్టోబరు 22న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తర్వాత జాప్యం జరగడంతో ఎన్నికల కమిషన్ అనుమతి కోసం ఇన్నిరోజులు ఎదురు చూశారు. ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సీఈవోగా వసంత రాయుడు విధుల్లో చేరారు. తొలుత కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిని కలిసిన వసంతరాయుడు, తర్వాత జిల్లా పరిషత్‌కు వచ్చారు. డిప్యూటీ సీఈవో జే.మోహనరావు తదితరులు పుష్ప గుచ్ఛాలతో కొత్త సీఈవోకి స్వాగతం పలికారు.



ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి సాంబశివరావును సన్మానిస్తున్న ప్రత్తిపాటి తదితరులు

టీడీపీలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 31 : రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు టీడీపీలోనే సముచిత స్థానం, గౌరవం ఉంటాయని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలు చేసుకొనే పరిస్థితి ఉండేదని, గడిచిన ఐదు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం దానిని పూర్తిగా చెడగొట్టిందన్నారు. పైగా ఆర్యవైశ్యుల సంక్షేమం పట్టక పోగా వైసీపీ ఏలుబడిలో వారి పై దాడులు పెరిగాయని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా ఎన్నికైన గుర్రం సాంబశివరావు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులతో కలసి బుధవారం మాజీ మంత్రి ప్రత్తిపాటిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాంబశివరావును ప్రత్తిపాటి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి పేదల జీవితాలకు భరోసా కల్పించింది చంద్రబాబు హయాంలోనని, తర్వాత వారి సంక్షేమం, అభివృద్ధికి జగన్ ఒక్క పనైనా చేశారా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలుగా వ్యాపార కార్యకలాపాలు పూర్తిగా దెబ్బతిని అభద్రతతో ఉన్న ఆర్యవైశ్యులంతా టీడీపీ వైపే చూస్తున్నారని, వారంతా ఏకతాటి పైకి రావాలని, అభివృద్ధి నిరరోదక వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ ఆస్పత్రులపై ఐటీ దాడులు

- కీలక పత్రాలు, హార్డ్‌డిస్క్, పెన్‌డ్రైవ్‌లు స్వాధీనం

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలోని నాలుగు కార్పొరేట్ ఆస్పత్రులపై ఆదాయపుపన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించి సర్వే చేపట్టారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఈ సర్వేలు కొనసాగాయి. ఐటీశాఖ ఉన్నతాధికారులతో పాటు సిబ్బంది వీటిల్లో పాల్గొన్నారు. సర్వే సందర్భంగా కీలకపత్రాలు, కంప్యూటర్ హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్‌లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిసింది. ఏకకాలంలో కొత్తపేట పరిసరాల్లోని ఈ నాలుగు ఆస్పత్రులపై దాడులు నిర్వహించడం కార్పొరేట్ ఆస్పత్రుల వర్గాల్లో కలకలం రేకెత్తించింది. ఆయా ఆస్పత్రుల్లో తగిన బిల్లులు లేకుండా వైద్య చికిత్సలు చేయడం, రోగి వద్ద తీసుకొనే ఫీజుల కంటే బిల్లుల్లో నగదు మొత్తాన్ని తక్కువగా చూపిస్తున్నారన్న విషయాలపై ఫిర్యాదులు ఉన్నాయని, అందుకే ఆయా ఆస్పత్రులపై ఆదాయపన్నుల శాఖ అధికారులు దాడులు చేసినట్లు సమాచారం.

డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

- గుంటూరు డీఆర్‌వోగా పెద్ది రోజ
- కృష్ణాజిల్లాకు చంద్రశేఖర్‌రావు..

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పలువురు డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానంగా గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర్‌రావుని బదిలీ చేసి కృష్ణా జిల్లా డీఆర్‌వోగా నియమించింది. అక్కడ విధులు నిర్వహిస్తున్న పెద్ది రోజని గుంటూరు డీఆర్‌వోగా పోస్టింగ్ చేసింది. ఆమె గతంలో నగరపాలకసంస్థ అదనపు కమిషనర్‌గానూ విధులు నిర్వహించారు. అలానే గుడివాడ మునిసిపల్ కమిషనర్ వీ.మురళీకృష్ణని సత్తెనపల్లి ఆర్‌డీవోగా, వరద సుబ్బారావు(పోలవరం)ని పులిచింతలకు, వల్లభనేని శ్రీనివాసరావు(పులిచింతల)ని ఎన్‌టీఆర్‌జిల్లా డీఆర్‌వోగా నియమించింది. కే రాజ్యలక్ష్మి('ఎంయూడీఏ)ని గుంటూరు నగరపాలకసంస్థ అదనపు కమిషనర్‌గా, లక్ష్మి శివకుమారి(జీఎంసీ అదనపు కమిషనర్)ని గోపాలపురం ఓఎన్‌జీసీ భూసేకరణ అధికారిగా, ఎం.వెంకట సుధాకర్(గోపాలపురం ఓన్‌జీసీని బాపట్ల సమగ్రశిక్ష ఏపీసీగా, ఎం.శిరీషని గుంటూరు డీటీడబ్ల్యూవోగా, జీ.సూర్యనారాయణరెడ్డిని చీరాల ఆర్‌డీవోగా, పీ.సరోజినిని నరసరావపేట ఆర్‌డీవోగా, ఎం.శేషిరెడ్డిని కర్నూలు ఆర్‌డీవోగా బదిలీ చేసింది. ఎం వెంకట శివరామిరెడ్డి (డ్వామా పీడీ గుంటూరు)ని ధర్మవరం ఆర్‌డీవో, ఎం విశ్వేశ్వరరావుని ఏపీసీఆర్‌డీఏకి, కే.బాలకృష్ణని ఆరోగ్యశ్రీ అదనపు సీఈవోగా, బీ నర్మదమునిని పులిచింతల పల్నాడు పీఏ టూ స్పెషల్ కలెక్టర్‌గా, ఏ.కుమార్‌ని డ్వామా పీడీగా, సీహెచ్ సుధారాణిని బాపట్ల ఐసీడీఎస్ పీడీగా, బీఎల్ఎన్ రాజకుమారిని సత్తెనపల్లి ఆర్‌డీవో నుంచి కేఆర్ఆర్‌సీ ఏలూరు ఎస్‌డీసీగా నియమిస్తూ సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	119, 127,138
చికెన్ విత్ స్కిన్	226.00
చికెన్ స్కిన్ లెస్	236.00

1,28,340 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,32,165 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,28,340 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 76,406 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	20200
నెంబరు. 5	11000	18800
273	13500	15000
341	9500	20000
4884	8500	16500
సూపర్ 10	18000	18000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	21000
బ్యాడిగి	9000	20000
దేవనూరు డీలక్స్	10500	20000
తెల్లకాయలు	5000	12500

గుంటూరులో బాలల హక్కుల కమిషన్ పర్యటన



బాల సదనంలో వివరాలు తెలుసుకుంటున్న కమిషన్ చైర్మన్ కేసరి అప్పారావు

గుంటూరుసిటీ, జనవరి31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసరి అప్పారావు, సభ్యురాలు టీ.ఆదిలక్ష్మి బుధవారం గుంటూరులో పర్యటించారు. జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలోని మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనంను తనిఖీ చేసి, వివిధ రికార్డులను, రిజిస్టర్లను, బాలికల వివరాలను పరిశీలించారు. అక్కడ బాలికలకు కల్పించిన సౌకర్యాలను, వసతులు, బాలికల ఆరోగ్య, విద్య, ప్రగతి, తదితర వివరాలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలికలందరి రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన వివిధ చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. బాలికలకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. బాల సదనంలోని సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తంచేసారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతాన్ని అడవిగా మార్చారు

- ఒక్క అంగుళం అభివృద్ధిని కొనసాగించ లేదు
- 1506వ రోజుకు ఆందోళనలు

తుళ్లూరు,జనవరి 31: బంగారం లాంటి రాజధాని ప్రాంత భూములను అడవిగా మార్చారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క అభివృద్ధి పని అంగుళం కూడా ముందుకు కొనసాగలేదని రాజధాని అమరావతి నిర్మాణానికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి.. సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులురైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు బుధ వారం నాటికి 1506వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు రైతులు మాట్లాడుతూ.. తమకు చెల్లించాల్సిన వార్షిక కౌలు చెల్లించకుండా సీఎం జగన్‌రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాజధానిని అభివృద్ధి చేయలేని, చేత కాని పాలకులు తక్షణమే పదవుల నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. పచ్చి అబద్దాలతో సీఎం జగన్‌రెడ్డి పాలన చేయటం సిగ్గు చేటన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతోపాటు తాడికొండ,మంగళగిరి నియోజకవర్గాలలో మూడు రాజధానులొద్దు అమరావతే ముద్దు అంటూ నినాదాలు చేశారు.



తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



ముస్తఫా అరాచకాలను మీడియాకు చూపుతున్న నసీర్

ఎమ్మెల్యే ముస్తఫా అవినీతికి హద్దే లేదు

- టీడీపీ-జనసేనలకు సామాన్య ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు
- టీడీపీ గుంటూరు తూర్పు ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్

గుంటూరు, జనవరి 31(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ముస్తఫా అవినీతికి హద్దే లేకుండా పోతోందని టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ ఆరోపించారు. బుధవారం టీడీపీ తూర్పు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముస్తఫా అవినీతికి చిరునామాగా మారారని, ఏ చిన్న పనికి కమీషన్లకు పాల్పడుతున్నారని, నియోజకవర్గాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన 'రా కదలిరా' కార్యక్రమం వైసీపీ నేతల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని అన్నారు. బాబుకు వస్తున్న ప్రజా మద్దతుతో తాడేపల్లి కొంపలో వణుకు మొదలైందన్నారు. ముస్తఫా, ఆయన వారసులు చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన పార్టీల తరపున సామాన్యులే స్టార్ క్యాంపైనర్లుగా పనిచేయబోతున్నారని ప్రజా మద్దతు కూడగట్టుకొని సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపుతారని తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతురాజు సమత, ముప్పవరపు భారతి, వేములకొండ శ్రీనివాస్, పఠాన్ జమీర్, శ్రీను నాయక్ పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

జిల్లాలో మరికొందరు సీఐల బదిలీ

గుంటూరు, జనవరి 31: జిల్లాలో సీఐల బదిలీలు కొనసాగుతున్నాయి. మరికొందరు సీఐలు బదిలీ అయినట్లు బుధవారం పోలీసులు ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బదిలీ అయిన ఆయా సీఐల వివరాలు ఇలా ఉన్నాయి. రేంజ్ విఆర్‌లో ఉన్న పీ.దేవప్రభాకర్‌ను లాలాపేట పోలీస్ స్టేషన్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న పీ.భాస్కర్‌ను పొన్నూరు టౌన్‌కు నియమించారు. రేంజ్ విఆర్ లో ఉన్న టి వెంకటేశ్వర్లను తెనాలి రూరల్ సర్కిల్‌కు నియమించారు. షేక్ సుభానిని తుళ్లూరు-1కు, కే.సురేష్‌ను మాచర్ల రూరల్ సర్కిల్‌కు, పి రమేష్‌ను చిలకలూరిపేట టౌన్‌కు, నెల్లూరు సీసీఎస్‌లో ఉన్న బి.రమేష్ బాబును నరసరావుపేట ట్రాఫిక్ స్టేషన్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న బి.సుబ్బ నాయుడును పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్‌కు, రేంజ్ వీఆర్‌లో ఉన్న సిహెచ్‌ఎల్ఎన్ శ్రీనివాస్‌ను చుండూరు సర్కిల్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న బి.సింగయ్యను బాపట్లజిల్లా డీటీసీకి, రేంజ్ విఆర్‌లో ఉన్న హజరత్తయ్యను బాపట్ల దిశాస్టేషన్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న ఎస్.సుబ్బారావును త్రిపురాంతకం సర్కిల్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న దాసరిప్రసాద్‌ను గిద్దలూరు రూరల్ సర్కిల్‌కు నియమించారు. అదేవిధంగా పట్టాభిపురం సీఐ పీ.వీరేంద్రబాబును ఫిరంగిపురం స్టేషన్‌కు, రేంజ్ విఆర్‌లోవున్న ఎస్.విజయచంద్రను పట్టాభిపురం నకు, రేంజ్ వీఆర్లో ఉన్న జే.రామకోటయ్యను కంభం సర్కిల్‌కు, కంభం సర్కిల్‌లో వున్న ఏం రాజేష్‌కుమార్‌ను సత్తెనపల్లిరూరల్ సర్కిల్, రేంజ్ వీఆర్‌లో ఉన్న వై.శ్రీహరి ని బాపట్ల రూరల్‌స్టేషన్‌కు నియమించారు.

జిల్లాలో ఇద్దరు అదనపు ఎస్పీలు బదిలీ

జిల్లాలో ఇద్దరు అదనపు ఎస్పీలను బదిలీ చేశారు. జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పీ కే సుప్రజను ఏసీబీకి బదిలీ చేశారు. ఆస్థానంలో విజయవాడ అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న జీవి రమణమూర్తిని నియమించారు. అదేవిధంగా విజయవాడలో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ లక్ష్మీపతిని పల్నాడు జిల్లా క్రైమ్స్ అదనపు ఎస్పీగా నియమించారు. అదేవిధంగా గుంటూరు జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ కుంభ కోటేశ్వరరావును ఎన్టీఆర్‌జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో ఏఆర్ అదనపు ఎస్పీగా నియమించారు.

మార్చి 3న పల్స్ పోలియో

గుంటూరు, జనవరి 31: మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లావైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మీ సూచించారు. వైద్యాధికారులు, సూపర్ వైజర్లతో డీఎమ్‌హెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఐదేళ్ళ లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు ఇప్పించాలని, జలుబు, దగ్గు ఉన్నా ఈ చుక్కలు ఆపరాదని అన్నారు. సంచార జాతులు, యాచకులు, ఇటు బట్టీలు, వివిధ పరిశ్రమల్లో పనిచేయు కార్మికుల పిల్లలు, ఇంతకు ముందు వేయించుకోని ప్రతి పిల్లవానికి తప్పనిసరిగా పోలియో చుక్కలు ఇప్పించాలని సూచించారు. సర్వేలన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్టెఫీ మాట్లాడుతూ మార్చి 3న బూత్ యాక్టివిటీ, 4 నుంచి 5 వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి, 6న మున్సిపాలిటీలలో పోలియో చుక్కల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ దాసరి శ్రీనివాసులు, డాక్టర్ ఏ శ్రావణ్‌బాబు, డాక్టర్ చుక్కారత్న, మన్మోహన్, డాక్టర్ ఇ అన్నపూర్ణ, డాక్టర్ బి లక్ష్మీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ రోజునే

పెన్షన్ ప్రయోజనాలన్నీ అందించాలి

గుంటూరు, జనవరి 31: ముఖ్యమంత్రి సూచన మేరకు ఉద్యోగ విరమణ రోజునే పెన్షన్ ప్రయోజనాలన్నీ అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలివ్వాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి లేఖ ద్వారా వినతిపత్రం పంపినట్లు పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ శాఖల పరిపాలనా విభాగాలను ప్రక్షాళన చేసైనా సరే ఉద్యోగ విరమణ రోజునే జీపీఎఫ్, ఫ్యామిలీ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్ అందించే విధంగా చర్యలు చేపట్టాలని, ఆలస్యమైతే వారికి యాంటిస్పేటరీ పెన్షన్ చెల్లించే విషయంలో ఆలస్యం కాకుండా త్వరితగతిన చెల్లించాలని కోరారు. ఒక ఉద్యోగి సర్వీసులో నుంచి డిస్మిస్ అయినా, రిమూవల్ అయినా వారి కుటుంబ పరిస్థితుల ఆధారంగా చేసుకొని ఆయన పనిచేసిన శాఖలో నియామక అధికారి న్యాయమని భావిస్తే అర్హత గల పెన్షన్‌లో 2/3వంతు కారుణ్య భృతి ఇచ్చే విధంగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగి ఉద్యోగ విరమణకు ఆరు నెలలు ముందుగానే పెన్షన్ ప్రతిపాదనలన్నీ ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి పంపి ఉద్యోగ విరమణ రోజునే పెన్షన్ ప్రయోజనాలన్నీ అందేలా చర్యలు తీసుకోవాలని వీరయ్య కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలి

గుంటూరు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్క పౌరుడికి వివరించాలని ఆ పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధానకార్యదర్శి నూకల మధుకర్‌జీ ఆదేశించారు. 'పల్లెకు పోదాం చలో' జిల్లాస్థాయి ప్రశిక్షణ కార్యక్రమం బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మధుకర్‌జీ 'పల్లెకు పోదాం చలో' కార్యక్రమ వివరాలను వివరించారు.

ఓటు దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

- అధికారులకు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఎస్ఆర్ -2024పై సమీక్ష

గుంటూరు సిటీ, జనవరి 31 : ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్- 2024కు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తి చేసి జనవరి 22వ తేది ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని, తుది జాబితా ప్రచురణ అనంతరం అందిన దరఖాస్తులు, పెండింగ్‌లో వున్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జేసీ జి.రాజకుమారి, జీఎంసీ కమిషనర్ కీర్తీచేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్, ఆర్డీవో కే.చంద్రశేఖరరావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశంనిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా తుదిప్రచురణ తర్వాత వచ్చిన క్లెయిమ్‌లను క్షుణంగా పరిశీలించి పరిష్కరించాల న్నారు. బీఎల్వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటికివెళ్ళి ఓటర్ వెరిఫి కేషన్‌చేయాలని, ఓటరు నమోదు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడితే చర్యల తప్పవని హెచ్చరించారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్రరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీఖర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్స్ టెక్నాలజీ కోర్సులదే భవిష్యత్తు

- ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.సునీత
- టెక్స్‌టైల్ కోర్సులపై విద్యార్థులకు అవగాహన వర్క్‌షాప్



వర్కుషాపులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ కే సునీత

గుంటూరు,జనవరి31 (ఆంధ్రజ్యోతి): టెక్స్‌టైల్స్ టెక్నాలజీ కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులు ఈ కోర్సులను ఎంచుకోవటం ద్వారా తక్షణం ఉపాధి పొందవచ్చని రాష్ట్ర చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి కే.సునీత తెలిపారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో టెక్స్‌టైల్స్ కోర్సులపై అవగాహనకోసం విద్యార్థులకు నిర్వహించిన వర్క్‌షాపులో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డితో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఆశాజనకమైన అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, టెక్స్‌టైల్స్ రంగంలో వృత్తిని ఎంచుకునేలా విద్యార్థులను ప్రేరేపించడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. టెక్స్‌టైల్స్ రంగంలో విస్తారమైన అవకాశాలను నొక్కి. చెబుతూనే వివిధ కోర్సులను అన్వేషించమని విద్యార్థులకు సూచించారు. అవగాహనలేని కారణంగానే చాలా మంది టెక్స్‌టైల్ కోర్సులను అభ్యసించలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో టెక్స్ టైల్ పరిశ్రమలు 18,507చిన్నవి, 147 భారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధికి స్థానికంగా అందుబాటులోని మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. వర్క్‌షాపులో ప్రభుత్వ టెక్స్ టైల్ టెక్నాలజీ ఇనిస్టూట్ ప్రిన్సిపాల్ కే.మహమ్మద్, టెక్స్ టైల్ అసోసియేషన్ ప్రతినిధులు రఘురామిరెడ్డి, జోతిర్మయి టెక్స్‌టైల్స్ మాజీ గ్రూప్ జనరల్ మేనేజరు బీ.వెంకటేశ్వర్లు, ఏటీఈ ఎంటర్ ప్రైజెస్ సెల్స్ మేనేజరు ఎండీ ఖాదీర్ ఖాన్, అవర్స్ టెక్స్ టైల్ డైరక్టర్ ఎన్.నాగేశ్వరరావులు టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో ఏపీ పటేల్, కన్నబాబు, బీమయ్య, కోటి రావు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు బాధ్యతలు స్వీకరించనున్న

ఎస్పీ తుషార్ డూడీ

గుంటూరు, జనవరి 31: జిల్లా ఎస్పీగా నియమితులైన తుషార్ డూడీ గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. బుధవారం రాత్రే ఆయన గుంటూరు చేరుకున్నారు. కడప అదనపు ఎస్పీగా పని చేస్తున్న తుషార్ డూడీకి ఎస్పీగా ఉద్యోగోన్నతి కల్పించి గుంటూరు జిల్లాకు నియమించిన విషయం విధితమే. రాజస్థాన్‌కు చెందిన తుషార్ డూడీ ఐఐటీ పూర్తి చేసి 2018లో సివిల్స్‌కు ఎంపికై ఎస్పీ అయ్యారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన అమూల్యను వివాహం చేసుకున్నారు. ఆమె ప్రస్తుతం ఇండియన్ రైల్వేస్‌లో విజయవాడ రీజియన్‌లో పని చేస్తున్నారు.

ఆర్వీఆర్‌జేసీలో అంతర కళాశాల

బేస్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

గుంటూరు(విద్య),జనవరి 31: స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్ జేసీ కళాశాల క్రీడా మైదానంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంటర్-కాలేజియేట్ బేస్ బాల్ (మెన్) టోర్నమెంట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ జట్ల క్రీడా కారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. 'నాక్‌అవుట్ కమ్ లీగ్' పద్ధతిలో తొలి రోజు జరిగిన టోర్నమెంట్ పోటీల్లో నాక్ అవుట్ విభాగం ముగించుకున్న అనంతరం గురువారం జరిగే లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సెలెక్టర్లు డాక్టర్ పాతూరి శ్రీనివాస్, డాక్టర్ బుచ్చిబాబు కళాశాల పీడీ ఎం. శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేరేచర్ల నుంచి విజయవాడకు

పల్లె వెలుగు బస్సు సర్వీసు

గుంటూరు, జనవరి 31: పేరేచర్ల నుంచి విజయ వా డకు పల్లెవెలుగు బస్ సౌకర్యం కల్పించినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్‌సలామ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 నుంచి ఈకొత్త సర్వీసు అమల్లోకి వస్తుందన్నారు. పల్లెవెలుగు సర్వీసు ఉదయం 7.30 గంటలకు బయల్దేరి పేరేచర్ల, గుజ్జనగుండ్ల, జేకేసీ కళాశాల, చిల్లీస్ దాబా, ఇన్నర్‌రింగ్ రోడ్డు, పెదకాకాని, మంగళగిరి బైపాస్ మీదుగా ఉదయం 9.15 గంటలకు విజయవాడ చేరుతుందన్నారు. అలానే మరలా సాయంత్రం 5.30 గంటలకు విజయవాడలో బయల్దేరి మంగళగిరి బైపాస్, పెదకాకాని, ఇన్నర్‌రింగ్ రడ్డు, చిల్లీస్‌దాబా, జేకేసీ కళాశాల, గుజ్జనగుండ్ల సెంటర్ మీదుగా 7.15 గంటలకు పేరేచర్ల చేరుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకోవాలని కోరారు.

నగర పరిధిలో ఆర్టీసీ

కనీస చార్జి రూ.10 మాత్రమే

గుంటూరు, జనవరి 31: నగరంలో ప్రధాన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు ఎక్కితే కనీస ఛార్జీ రూ.10లు మాత్రమేనని జిల్లా ప్రజా రవాణాధికారి ఎం రవికాంత్ తెలిపారు. నగరంలో పరిధిలో బస్సు ఎక్కడ ఎక్కినా, ఎక్కడ దిగినా రూ.10లు మాత్రం ఛార్జీ చెల్లిస్తే చాలన్నారు. ఈ మేరకు డీపీటీవో గుంటూరు-1 డిపో మేనేజర్ రామకృష్ణతో కలిసి బుధవారం రూ.10 ఛార్జీ పోస్టర్లును ఆవిష్కరించారు. కార్యక్ర మంలో అసిస్టెంట్ మేనేజర్ నరసింహరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుంటూరు, జనవరి 31 : నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బుడంపాడు రైల్వే ట్రాక్ దగ్గరలో హైవే పై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. చిలకలూరిపేట నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఐరన్ లోడ్ బొలెరో డివైడర్ ను ఢీ కొట్టి బోల్తాపడింది. ఆ సమయంలో వాహనంలో ఐదుగురు వున్నారు. ఈ ప్రమాదంలో తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం, పెప్పరు గ్రామానికి చెందిన అంజి (35) అనే వ్యక్తి పై ఐరన్ వస్తువులు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన వారికి గాయాలు అయ్యాయి. ఈ మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి నేతలపై కేసు కొట్టివేత

గుంటూరు(తూర్పు), జనవరి31: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బైజూస్ సంస్థ చేసుకున్న ఒప్పందం వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4 న గుంటూరు అరండల్ పేట బైజూస్ కోచింగ్ సెంటర్ వద్ద నిరసన తెలిపిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేతలపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన కేసులును కోర్టు కొట్టివేసింది. బుధవారం ఐదవ న్యాయస్థానం జడ్జి కేసు విచారించి మహంకాళి సుబ్బారావు, పాశం వెంకటేష్, మద్దినేని కిరణ్ బాబు, శివలపై పెట్టిన కేసును కొట్టి వేసినట్లు తీర్పు ఇచ్చారు.

టీజేపీఎస్ కళాశాలలో వర్కుషాపు

గుంటూరు(విద్య),జనవరి 31: స్థానిక టీజేపీఎస్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'జాతీయ సేవా పథక కార్యక్రమ నిర్వహణ అధికారులు -సామాజికసేవా బాధ్యతలు' అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏటీపీ మనోహర్ తెలిపారు. ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్. డి. రవిశంకర్ రెడ్డి హాజరయ్యారు. ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్‌లో చేరి సమాజసేవలో పాల్గొనాలని రవిశంకర్‌రెడ్డి సూచించారు.

మధువన్ ఫుడ్ ప్లాజా ప్రారంభం

- గుంటూరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు




ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నిర్మించిన మధువన్ ఫుడ్ ప్లాజా


గుంటూరు(కార్పొరేషన్), జనవరి 31: గుంటూరు నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మాధవన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఆధ్వర్యంలో 'మధువన్ ఫుడ్ ప్లాజా'ను బుధవారం ప్రారంభించారు. హోటల్ రంగంలో 25 ఏళ్ల పాటు అనుభవం కలిగిన మధువన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రొప్రైటర్ కాకొల్లు నాగేశ్వరరావు ఖమ్మం, కొత్త గూడెం, విజయవాడ తదితర ప్రాంతాల్లో హోటల్ బ్రాంచిలను విస్తరించారు. గుంటూరులో హోటల్ ప్రారంభోత్సవం సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ హోటల్ రంగంలో విశేష అనుభవం కలిగిన నాగేశ్వరరావు గుంటూరులో హోటల్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఆయన రుచి, సుచి, శుభ్రతకు ఎంతో ప్రాధాన్యమిస్తారన్నారు. కార్యక్రమంలో మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, దేవినేని అవినాష్ బాబు, తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి జిల్లా జడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు, తెలంగాణ సీపీఐ నేత షబ్బీర్ భాష, బీఆర్ఎస్ నేత కోనేరు సత్యనారాయణ, త్రివేణి- కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రముఖ వ్యాపారవేత్త గంట రఘుబాబు, కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయప్రముఖులు పాల్గొన్నారు.

మేయర్ మనోహర్ నాయుడును సత్కరిస్తున్న మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు



కాకొల్లు నాగేశ్వర రావుని సత్కరి స్తున్న ఎమ్మెల్యే ముస్తఫా





హోటల్‌ను ప్రారంభిస్తున్న తెలంగాణరాష్ట్ర భద్రాద్రి జిల్లా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్

సర్వర్ డౌన్.. రిజిస్ట్రేషన్లకు అంతరాయం

- రెండు రోజులుగా సరిగా జరగని రిజిస్ట్రేషన్లు
- పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్స్ లోడ్.. మొరాయిస్తున్న సర్వర్
- ఇబ్బందులు పడుతున్న క్రయ విక్రయదారులు

గుంటూరు, జనవరి 31: సర్వర్ డౌన్ అయింది.. రిజిస్ట్రేషన్స్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో రెండు రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్స్ సరిగా జరగడంలేదు. సర్వర్ మొరాయిస్తుండటంతో రిజిస్ట్రేషన్స్ నిలిచిపోయాయని అధికారులు చెబుతున్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన లబ్ధిదారుల పేరిట మంజూరైన ఇళ్ళను సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు నిర్దేశించిన కొన్ని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది. దీంతో రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్‌పై ఒత్తిడి పెరగడంతో సర్వర్ మొరాయిస్తూ వస్తుంది. గుంటూరు జిల్లా పరిధిలోనే 568 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.

స్వల్ప అంతరాయమే తప్ప ఎక్కడా నిలిచిపోలేదు : జిల్లా రిజిస్ట్రార్ శైలజ

సచివాలయాల్లో జరుగుతున్న పేదలందరికీ ఇళ్ల పథకం రిజిస్ట్రేషన్ కారణంగా రిజిస్ట్రేషన్స్ సర్వర్‌పై కొంతమేర ఒత్తిడి పడడంతో అప్పుడప్పుడు సాధారణ రిజిస్ట్రేషన్స్‌కు స్వల్ప అంతరాయం ఏర్పడటం తప్ప ఎక్కడా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోలేదని గుంటూరు జిల్లా రిజిస్ట్రార్ శైలజ తెలిపారు. ఎప్పటికప్పుడు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. పూర్తిగా రిజిస్ట్రేషన్స్ నిలిచి పోయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.

వైభవంగా త్యాగరాజస్వామి నగరోత్సవం

గుంటూరు(తూర్పు), జనవరి31: స్థానిక లక్ష్మీపురం త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి కళావేదికగా జరుగుతున్న శ్రీ సద్గురు త్యాగరాజస్వామి అరాధాన ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా త్యాగరాజ స్వామికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి త్యాగరాజస్వామి నగరోత్సవం నిర్వహించారు. అనంతరం నాట్యాచార్యులు బీ. సురేష్ బాబు, వారి శిష్యబృందం ఆధ్వర్యంలో ప్రదర్శించిన త్యాగరాజస్వామి విరచిత నౌకా చరిత్రం నృత్య రూపకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్, సలహాదారు నేతి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎస్. గిరిజాశంకర్ పాల్గొని కళాకారులను సత్కరించారు.

విశాఖ ఐఐఎంలో పీహెచ్‌డీ



విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎంవీ)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది ఫుల్ టైం ప్రోగ్రామ్. జాతీయ పరీక్ష వ్యాలిడ్ స్కోర్ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు ప్రవేశాలు కల్పిస్తారు. ఎంపికైన అభ్యర్థులు గరిష్ఠంగా అయిదేళ్లలో ప్రోగ్రామ్‌ను పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రోగ్రామ్‌లో భాగంగా కోర్సు వర్క్, థీసిస్ వర్క్ ఉంటాయి.

స్పెషలైజేషన్‌లు: డెసిషన్ సైన్సెస్, ఎకనామిక్స్ అండ్ సోషల్ సైన్సెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మేనేజ్‌మెంట్ కమ్యూనికేషన్, మార్కెటింగ్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజీ.

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఏదేని మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. సీఏ/సీఎస్/ఐసీడబ్ల్యూఏఐ ఉత్తీర్ణులు, నాలుగేళ్లు లేదా ఎనిమిది సెమిస్టర్ల బ్యాచిలర్ డిగ్రీ పాసైనవారు కూడా అర్హులే. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారూ అప్లయ్ చేసుకోవచ్చు. వీరు 2024 డిసెంబరు 31 నాటికి ఒరిజినల్ సర్టిఫికెట్‌లు, మార్కుల పత్రాలు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులో యూజీసీ జేఆర్ఎఫ్ నెట్/సీఎస్ఐఆర్ నెట్/జీమ్యాట్/జీఆర్ఈ/గేట్ వ్యాలిడ్ స్కోర్ లేదా క్యాట్ 2023 స్కోర్/క్యాట్ 2023 రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పనిసరిగా సూచించాలి.

- ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు డిగ్రీ, పీజీ స్థాయుల్లో సైన్స్/మేథమెటిక్స్/మేనేజ్‌మెంట్/ఇంజనీరింగ్ కోర్సులు చదివి ఉండాలి. స్ట్రాటజీ స్పెషలైజేషన్‌కు సంబంధిత విభాగంలో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.

ఆర్థిక సహకారం: మొదటి రెండేళ్లు నెలకు రూ.37,000; మూడో ఏడాది నుంచి నెలకు రూ.42,000 స్టయిపెండ్‌గా ఇస్తారు. యూజీసీ నిబంధనల ప్రకారం కంటింజెన్సీ గ్రాంట్, హెచ్ఆర్ఏ ఇస్తారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ గ్రాంట్ కింద రూ.3,00,000; నేషనల్ కాన్ఫరెన్స్ గ్రాంట్ కింద రూ.60,000 చెల్లిస్తారు.

- అభ్యర్థులు ఏవేని రెండు స్పెషలైజేషన్‌లకు అప్లయ్ చేసుకోవచ్చు.
- **దరఖాస్తు ఫీజు:** రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 21
- **కాల్ ఫర్ పర్సనల్ ఇంటర్వ్యూ:** ఏప్రిల్ 21న
- **పర్సనల్ ఇంటర్వ్యూలు:** మే 13 నుంచి 17 వరకు
- **అడ్మిషన్ ఆఫర్:** మే 28
- **ప్రోగ్రామ్ రిజిస్ట్రేషన్ తేదీ:** జూన్ 24
- **వెబ్‌సైట్:** www.iimv.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/NcZvwclలో చదవండి.

దిక్సూచి DIKSUCHI

ఐఐటీ జోధ్‌పూర్‌లో పీజీ డిప్లొమా

జోధ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- పీజీ డిప్లొమా ఇన్ డేటా ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. ఇందులో మూడు ట్రైమెస్టర్లు ఉంటాయి. ప్రోగ్రామ్ మొత్తానికి 35 అకడమిక్ క్రెడిట్స్ నిర్దేశించారు. రిటెన్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా లైవ్ ఆన్‌లైన్ సెషన్స్, ఇండస్ట్రీ నిపుణులతో మాస్టర్ క్లాసెస్, ఆన్‌లైన్ ల్యాబ్ సెషన్స్, ప్రాజెక్ట్ వర్క్‌లు, మినీ ప్రాజెక్ట్ వర్క్‌లు, క్యాంపస్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌లు, అసైన్‌మెంట్‌లు, ఎండ్ ఎగ్జామినేషన్స్ ఉంటాయి. ఈ ప్రోగ్రామ్ పూర్తిచేసిన అభ్యర్థులు ఆసక్తి మేరకు ఎంటెక్‌లో జాయిన్ కావచ్చు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి కనీసం 50 శాతం మార్కులతో బీటెక్ డిగ్రీ ఉత్తీర్ణులు; బీఎస్సీ/బీసీఏతోపాటు ఎమ్మెస్సీ/ఎంసీఏ పూర్తిచేసినవారు; ఏదేని మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత విభాగంలో కనీసం ఏడాది అనుభవం తప్పనిసరి. పీజీ డిప్లొమా పూర్తిచేసిన తరవాత ఎంటెక్‌లో చేరాలనుకొనేవారికి డిగ్రీ/పీజీ స్థాయిలో ప్రథమ శ్రేణి మార్కులు ఉండాలి. బీఎస్సీ/ఎమ్మెస్సీ స్థాయిలో సైన్స్ సబ్జెక్టులు చదివి ఉండాలి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 3
- **వెబ్‌సైట్:** iitj.ac.in

ఏపీ వైద్య కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు

ఖాళీలు 255

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్... ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన/లేటరల్ ఎంట్రీలో కింద పేర్కొన్న ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: అసిస్టెంట్ ప్రొఫెసర్

అర్హత: సంబంధిత విభాగంలో మెడికల్ పీజీ(ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ, డీఎం) ఉత్తీర్ణులై ఉండాలి.

స్పెషాలిటీ: అనస్థీషియా, డెర్మటాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, న్యూక్లియర్ మెడిసిన్, ఓబీజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, సైకియాట్రీ, రేడియో డయాగ్నోసిస్, రేడియో థెరపీ, టీబీ అండ్ సీడీ, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్, ఆప్తల్మాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, పాథాలజీ, ఎన్‌పీఎం.

వయోపరిమితి: 42 సంవత్సరాలు మించకూడదు

ఎంపిక: అకడమిక్ స్కోర్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.1000. బీసీ, ఎస్సీ, ఈడబ్ల్యూఎస్, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.500.

చివరి తేదీ: ఫిబ్రవరి 2 **వెబ్‌సైట్:** https://dme.ap.nic.in/

జాబ్ కార్నర్

ఐఐటీ తిరుపతిలో టీచింగ్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి...టీచింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

1. అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-1
2. అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-2(కాంట్రాక్ట్)
3. అసోసియేట్ ప్రొఫెసర్
4. ప్రొఫెసర్



విభాగాలు: కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మెకానికల్ ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు బోధన/పరిశోధన అనుభవం ఉండాలి.

గరిష్ఠ వయోపరిమితి: అసోసియేట్ ప్రొఫెసర్‌కు 45 ఏళ్లు; అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-1కు 38 ఏళ్లు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-2కు 35 ఏళ్లు.

దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 29 **వెబ్‌సైట్:** https://iittp.ac.in/



ఈ సినిమా ట్రైలర్‌ని పదిసార్లు చూశా

అడివి శేష్

'ఈ వేదిక పై ఉన్న వాళ్లంతా ఏదో ఒక కల కని సాధించిన వాళ్లే. సుహాస్ గొప్పస్థాయికి వెళ్తాడని చెప్పగలను. ఇలాంటి టాలెంటెడ్ ఆర్టిస్టులు అరుదుగా ఉంటారు. ఈ సినిమా ట్రైలర్‌ను పదిసార్లు చూశా. అంత బాగా నచ్చింది. సినిమా పెద్ద హిట్ కావాలి' అని అడివి శేష్ ఆకాంక్షించారు. సుహాస్ హీరోగా నటించిన 'అంబాజీ పేట మ్యారేజి బ్యాండ్' చిత్రానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'నిర్మాతగా నేను మీ ముందు నిలబడడానికి ముగ్గురు వ్యక్తులు కారణం.. అల్లు అరవింద్, శిరీష్, బన్నీవాసు. దర్శకుడు దుష్యంత్ ఈ సినిమా కోసం రెండేళ్లు పనిచేశాడు. ఈ చిత్రం రిలీజ్ అయ్యాక అతని లైఫ్ మారిపోతుంది. అలాగే హీరో సుహాస్ మరో సినిమా జోలికి పోకుండా ఏడాది పాటు ఈ మూవీ మీదే ఫోకస్ చేశారు' అన్నారు. 'నేను గీతా ఆర్ట్స్‌లో నటిస్తున్నానంటే మా పేరెంట్స్ నమ్మలేదు. నాకు అవకాశం ఇచ్చిన బన్ని వాసుగారికి థాంక్స్. ఇప్పటి వరకూ నేను చేసిన సినిమాల్లో 'అంబాజీపేట మ్యారేజి బాండ్'లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చానని చెప్పగలను. దీనికి దర్శకుడు దుష్యంత్ డిటెయిలింగ్ కారణం' అన్నారు సుహాస్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బన్నీ వాసు, ఎస్.కె.ఎన్, దర్శకుడు సాయి రాజేశ్ తదితరులు కూడా మాట్లాడారు.

శేఖర్ కమ్ములతో మూడో సినిమా!



అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకొనే అద్భుతమైన చిత్రాలను రూపొందించడంలో పేరొందిన దర్శకుడు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం నాగార్జున, ధనుష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే శేఖర్ కమ్ములతోనే మరో చిత్రాన్ని నిర్మించనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ బుధవారం ప్రకటించింది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించనున్నాయి. సోనాలి నారంగ్ ఈ చిత్రానికి సమర్పకురాలు.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్న ఈ చిత్రం లార్జర్ దాన్ లైఫ్‌గా ఉండబోతోందని నిర్మాతలు వెల్లడించారు. టాప్ క్లాస్ టెక్నీషియన్లతో, హై బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మిస్తామన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ప్రస్తుతం నిర్మిస్తున్న చిత్రం పూర్తి కాగానే కొత్త సినిమా సెట్స్‌కు వెళతుందని నిర్మాతలు వెల్లడించారు. ఇంతకుముందు నాగచైతన్య, సాయిపల్లవి, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో 'లవ్ స్టోరీ' చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహనరావు నిర్మించిన సంగతి విదితమే.

దమ్ బిర్యానీలాంటి హ్యాపీ ఎండింగ్

యశ్ పూరి



'సినిమాలో అందమైన హ్యూమన్ ఎమోషన్ ఉంది. సినిమా కథకు అసలైన పాయింట్ అదే. శాపం అనేది చిన్న డ్రైవింగ్ ఫోర్స్ మాత్రమే. కథలో ప్రేక్షకులు కనెక్ట్ అయ్యేది ఎమోషన్‌కే. అన్ని దినుసులు ఉన్న దమ్ బిర్యానీ లాంటి సినిమా 'హ్యాపీ ఎండింగ్' అని చెప్పారు యశ్ పూరి. ఆయన హీరోగా నటించిన 'హ్యాపీ ఎండింగ్' చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా యశ్ మీడియాతో మాట్లాడుతూ 'పురాణాల్లోని శాపాలు అనే కాన్సెప్ట్ తీసుకుని మా దర్శకుడు కౌశిక్ ఈ చిత్రకథ తయారు చేశారు. సినిమాలో అంతా ఫన్. వినోదభరితంగా సాగిపోతుంది. ముఖ్యంగా చివరి పదిహేను నిముషాలు మిస్ కావద్దు.' అన్నారు, మూడు వేల ఏళ్ల కిందటి కాన్సెప్ట్ తీసుకుని ఇప్పటి జనరేషన్ ఆడియన్స్‌కు నచ్చేలా చిత్రాన్ని తీసినట్లు యశ్ చెప్పారు. ' న్యూ హీరో యంగ్ ఆడియన్స్‌ను అట్రాక్ట్ చేయాలంటే కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి. ఫ్రెండ్స్‌తో మీరు ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. నేను నాలుగు సినిమాలు చేశాను. అన్నింటిలోనూ స్టోరీ ఫస్ట్ హీరో. నేను సెకండ్ హీరోని. ఈ చిత్రంలోనూ అంతే' అని తెలిపారు యశ్.

'ధీర' విజయవంతం కావాలి

దిల్ రాజు



'చదలవాడ బ్రదర్స్‌ను పాతికేళ్ల నుంచి చూస్తూనే ఉన్నా. అనూరాధ ప్రొడక్షన్స్ బేనరుపై ఎన్నో అద్భుత చిత్రాలు నిర్మించారు. ప్రారంభంలో నాకు వారితో పెద్దగా పరిచయం లేదు. 'దసరా' చిత్రాన్ని శ్రీనివాసరావు గారు కొన్నారని తెలిసిన తర్వాత ఆయన్ని కలిశాను. ఆ తర్వాత వ్యక్తిగతంగా ఎంతో దగ్గరయ్యాం. ఫిల్మ్ చాంబర్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నేను గెలవడం కోసం ఆయన చాలా సాయం చేశారు. శ్రీనివాసరావుగారి అబ్బాయి లక్ష్ నటించిన 'ధీర' ట్రైలర్ బాగుంది. అతని కష్టానికి, యూనిట్ శ్రమకు తగిన ప్రతిఫలం రావాలి. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని విజయవంతం చేయాలి' అని కోరారు దిల్ రాజు. మంగళవారం జరిగిన 'ధీర' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. చిత్రం బిగ్ టికెట్‌ను దిల్ రాజు, గోపీచంద్ మలినేని, త్రినాథరావు నక్కిన లాంచ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీనివాసరావు మాట్లాడుతూ 'మా అబ్బాయి లక్ష్ ను చూసి గర్విస్తుంటాను. 'ధీర' ఫిబ్రవరి 2న విడుదల కానుంది. మా బేనర్‌లో ఇప్పుడు పదహారు చిత్రాలు తయారవుతున్నాయి. ప్రతి నెలా ఒకటి చొప్పున విడుదల చేస్తాం.' అని చెప్పారు. 'ఈ సినిమాలో పాత్రకూ, రియల్ లైఫ్‌లోని నా క్యారెక్టర్‌కూ ఏ మాత్రం సంబంధం లేదు. పక్కనోడి గురించి పట్టించుకోకుండా తనకు నచ్చింది చేస్తుంటాడు. అలాంటి వాడికి ఓ మిషన్ అప్పగిస్తే, ఆ ప్రయాణంలో వచ్చే సమస్యల్ని 'ధీర'లో చూపిస్తున్నాం. మా నాన్నగారు లేకపోతే నేను లేను. ఆయన వన్ మ్యాన్ ఆర్మీ' అన్నారు లక్ష్. 'ధీర' చాలా యూనిక్ పాయింట్ అని దర్శకుడు విక్రాంత్ చెప్పారు. హీరో పాత్రకు కూడా గ్రే షేడ్స్ ఉంటాయనీ, ఎనభై శాతం చిత్రం నైట్ ఎఫెక్ట్‌లోనే ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వై.వి.ఎస్.చౌదరి తదితరులు మాట్లాడారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/b4qhPnf లో చదవండి.

మున్సిపల్ కమిషనర్‌గా శేషన్న



నూతన కమిషనర్ శేషన్నకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమిషనర్ జస్వంతరావు

తెనాలి అర్బన్, జనవరి 31: మున్సిపల్ కమిషనర్‌గా బి.శేషన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ధర్మవరం నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు మున్సిపల్ కార్యాలయంలో ప్రస్తుత కమిషనర్ జస్వంతరావు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత కమిషనర్ ఒంగోలు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. నూతన కమిషనర్‌ను మున్సిపల్ ఉద్యోగులు, కౌన్సిలర్లు, పలువురు కాంట్రాక్టర్లు కలిసి అభినందించారు.

పట్టణాభివృద్ధికి కమిషనర్ సహకారం అభినందనీయం

● ఎమ్మెల్యే శివకుమార్



కమిషనర్ జస్వంతరావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, కౌన్సిలర్లు

తెనాలి అర్బన్, జనవరి 31: పట్టణాభివృద్ధికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు అభినందనీయులని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఒంగోలు బదిలీ అయిన కమిషనర్‌ను తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ల పాటు కమిషనర్‌గా పనిచేసి పట్టణాభివృద్ధికి కృషి చేశారని, ప్రజా ప్రతినిధులు, అధికారులకు ప్రజలకు మధ్య సమన్వయకర్తగా నిలిచి ఎలాంటి సమస్యలు రాకుండా పరిపాలన చేశారని చెప్పారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా పట్టణ అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నారని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, నూతన కమిషనర్ బి.శేషన్న, రమేష్, మాజీ చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఉప కమిషనర్ కరీమ్

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

తెనాలి క్రైం, జనవరి 31: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ షేక్ కరీమ్ తెలిపారు. బుధవారం పట్టణంలో ప్రాంతీయ రవాణా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హెల్మెట్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ కరీమ్ మాట్లాడుతూ మెరుపువేగం, నిర్లక్ష్యం కారణాలతో ఏడాదికేడాది ప్రమాద మరణాల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణకు, రహదారుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ద్విచక్ర వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. జిల్లాలో ఈ ఏడాదిలో ఈ ప్రమాద మరణాల సంఖ్య 300లకు చేరుకుందని, మరో 1500మంది గాయాలపాలై అంగవైకల్యం కలిగిందని తెలిపారు. ఈ ప్రమాదాలు నివారించడానికి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు కలిగిన హెల్మెట్ ధరించడంతో పాటు నిబంధనలు పాటిస్తూ పరిమితికి మించి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్, టూటౌన్ సీఐ సుధాకర్, మోటారు వాహన తనిఖీ అధికారులు ఎన్.గోపాల్, రాఘవరావు, మధుసూదనరావు, పట్టణ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కరిముల్లా, వివిధ వాహనాల డీలర్లు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.



డాక్టర్ బాబుకు తుమ్మల సాహితీ పురస్కారం ప్రదానం చేస్తున్న సినీ నిర్మాత సాయిమాధవ్

డాక్టర్ బాబుకు తుమ్మల సాహితీ పురస్కారం

తెనాలి అర్బన్, జనవరి 31: డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడికి తుమ్మల వెంకట్రామయ్య సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. కవిరాజా పార్కులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అరసం జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు అధ్యక్షతన ఈ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సినీ రచయిత బుర్రా సాయిమాధవ్ మాట్లాడుతూ ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి జన్మభూమి రుణం తీర్చుకుంటూ ధన్యత పొందారని చెప్పారు. విదేశాలలో గొప్ప పేరు ప్రతిష్ఠలు సంపాదించి పుట్టిన ప్రాంతానికి ఎన్నో సేవా కార్యక్రమాలు, చేయూత అందిస్తున్నారని చెప్పారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ భావి తరాలకు అందించేందుకు బాబు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దళిత విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గుజ్జర్లమూడి కృపాచారి, షేక్ అబ్దుల్ హకీం జాని, అయినాల మల్లేశ్వరరావు, కనపర్తి బెన్‌హర్ తదితరులు ప్రసంగించారు.

ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి

● ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు

కొల్లిపర, జనవరి 31: ఇంటి పన్నుల వసూలును వేగవంతం చేయాలని ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణశంకరరావు మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామాల్లో కోటి 38లక్షల 5వేల రూపాయలు ఇంటి పన్నులను వసూలు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 35లక్షల రూపాయలు మాత్రమే వసూలు అయినట్లు పేర్కొన్నారు. నూటికి నూరుశాతం వసూలు చేయాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందన్నారు. దోమల నివారణపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. డ్రెయినేజీల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూచుకోవాలన్నారు. సమావేశంలో పరిపాలనాధికారి చంద్రమోహన్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల సమస్యలపై గద్దర్ పోరాటం: అశోక్‌కుమార్



గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాకారులు

తెనాలి అర్బన్, జనవరి 31: పేదల సమస్యలపై తన జీవితకాలం గద్దర్ పోరాటం చేశారని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి వై.అశోక్ కుమార్ చెప్పారు. దేవీచౌక్‌లోని ప్రజా ఉద్యమ నిర్మాణ కార్యాలయంలో బుధవారం గద్దర్ 76వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలోని మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు పాటల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేవారని చెప్పారు. ఆధునిక యుగ విప్లవాత్మక అభ్యుదయ మూర్తిగా కొనసాగారని చెప్పారు. కార్యక్రమంలో రావూరి శివకృష్ణ, నందూరి నారాయణ, విక్టర్‌బాబు, మోజెస్, సుందరరామయ్య, బ్రహ్మానందరెడ్డి, ఏడుకొండలు, శ్రీనివాసరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

తెనాలి క్రైం, జనవరి 31: కోర్టు ప్రాంగణంలో మార్చి 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెనాలి మండల న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ 6వ అదనపు జిల్లా జడ్జి కె.పి.బాలాజీ తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాదాల కేసులు, ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరిస్తారన్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో చాలావరకు కక్షిదారులు పరస్పర అవగాహనతో కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోదగినవే. వీరు భేషజాలకు పోకుండా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోగలిగితే విలువైన సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. రాజీ అయితే ఇరువురు విజయం సాధించినట్లేనని ఆయన తెలిపారు. కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయాధికారి కోరారు.

ఘనంగా శ్రీనివాసుని కలశాభిషేకం, దీపాలంకరణ సేవ



స్వామి వారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

తెనాలి అర్బన్, జనవరి 31: కలియుగ దైవం శ్రీనివాసునికి సహస్ర కలశాభిషేకం, సహస్ర దీపాలంకరణ సేవ ఘనంగా నిర్వహించారు. తాలూకా జూనియర్ కళాశాలలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వర సప్తాహ వైభవోత్సవాలలో బుధవారం ఉదయం తిరుమలలో జరిగిన రీతిలోనే సుప్రభాత సేవ, హోమాల సేవ, అర్చన భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. యాగశాలలో హోమాలు చేశారు. బూంది మిఠాయితో చేసిన మండపంలో కొలువుదీరిన వెంకటేశ్వరస్వామి భక్తులను ఆకట్టుకుంటున్నారు. శృంగేరీ ఆస్థాన పండితులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి పురాణ ప్రవచనం చేశారు. భక్తులు సామూహికంగా సహస్ర గళార్చన కార్యక్రమం నిర్వహించారు. లక్ష లడ్డూలతో అర్చన, నివేదన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు ఉచితంగా అందజేశారు. శ్రీవిద్యాపీఠం, శ్రీసాలిగ్రామ పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారి సేవల విశిష్టతను బాలస్వామి వివరించారు. పద్మశ్రీ శోభరాజు అన్నమయ్య వైభవాన్ని కీర్తించారు. ట్రస్ట్ చైర్మన్ నంబూరు కృష్ణమూర్తి, ఉప్పల నాగేశ్వరరావు, కొత్తసుబ్రహ్మణ్యం, ముద్దాభక్తుని రమణయ్య, వరలక్ష్మి, ప్రభారాణి, రామకృష్ణ, జయలక్ష్మి పాల్గొన్నారు.

సర్వర్ డౌన్.. రిజిస్ట్రేషన్లకు అంతరాయం

● రెండు రోజులుగా సరిగా జరగని రిజిస్ట్రేషన్లు

● పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్ల లోడ్.. మొరాయిస్తున్న సర్వర్

● ఇబ్బందుల్లో క్రయవిక్రయదారులు

గుంటూరు, జనవరి 31: సర్వర్ డౌన్ అయింది. రిజిస్ట్రేషన్స్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో రెండు రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్స్ సరిగా జరగడం లేదు. సర్వర్ మొరాయిస్తుండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని అధికారులు చెబుతున్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన లబ్ధిదారుల పేరిట మంజూరైన ఇళ్లను సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు నిర్దేశించిన కొన్ని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోంది. దీంతో రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్‌పై ఒత్తిడి పెరగడంతో సర్వర్ మొరాయిస్తూ వస్తుంది. గుంటూరు జిల్లా పరిధిలోనే 568 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది.

స్వల్ప అంతరాయమే తప్ప ఎక్కడా నిలిచిపోలేదు: జిల్లా రిజిస్ట్రార్ శైలజ

సచివాలయాల్లో జరుగుతున్న పేదలందరికీ ఇళ్ల పథకం రిజిస్ట్రేషన్ కారణంగా రిజిస్ట్రేషన్స్ సర్వర్‌పై కొంతమేర ఒత్తిడి పడడంతో అప్పుడప్పుడు సాధారణ రిజిస్ట్రేషన్స్‌కు స్వల్ప అంతరాయం ఏర్పడటం తప్ప ఎక్కడా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోలేదని గుంటూరు జిల్లా రిజిస్ట్రార్ శైలజ తెలిపారు. ఎప్పటికప్పుడు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. పూర్తిగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న సీఐ రమేష్‌బాబు

తెనాలి మారీసుపేట, జనవరి 31: రాత్రులు మూసిఉన్న దుకాణాల్లో, ఎవ్వరూ లేని ఇండ్లలోకి చొరబడి చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు త్రీటౌన్ సీఐ బి. రమేష్‌బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి నిందుతుడిని అతడి వద్ద స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి వస్తువులను చూపుతూ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని బాలాజీరావుపేటలో ఓ ఆటోమొబైల్ షాపులో జనవరి 13న అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న షాపులో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి సుమారు రూ.55వేలు చోరీ చేశారని షాపు నిర్వాహకుడు శానంపూడి రఘురామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టామన్నారు. దర్యాప్తులో గోదావరి జిల్లా తణుకు మండలానికి చెందిన పంది మణికంఠ తెనాలిలో రాత్రులు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించాడని అతడిని పట్టుకుని విచారించడంతో మరిన్ని చోరీలు వెలుగుచూశాయన్నారు. ఇదే నిందితుడు తెనాలి చెంచుపేటలోని ఓ ఇంట్లో బీరువాల్లో ఉన్న రూ.43వేలు నగదు, రెండు బేబీ బంగారపు ఉంగరాలు, రెండు బంగారపు చెవి జూకాలు దొంగిలించుకుని పోయి వాటిని తెనాలిలో అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇదే నిందితుడు గత సంవత్సరం ఏప్రిల్‌లో బాలాజీరావుపేటలోని ఓ ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న రెండు బంగారపు ఉంగరాలు, ఒక జత వెండి పట్టీలు, హుండీలో ఉన్న రూ.2000 దొంగిలించి నగదుతో జల్సా చేసినట్లు తెలిపారు. అతడి నుంచి మొత్తం 13గ్రాముల బంగారం రూ.25వేలు నగదు రికవరీ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిందితుడిని పట్టుకున్న ఏఎస్ఐ పీడీ ప్రసాద్, పీసీలు పి.మురళి, ఎం.అంకయ్యలను సీఐ అభినందించారు.

వైష్ణవి జూనియర్ కళాశాలలో ఉచిత దంత వైద్యశిబిరం

తెనాలి అర్బన్, జనవరి 31: స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాలలో ఉచితంగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. శివ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పటల్ వైద్యులు హరిప్రియ బుధవారం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. దంత సమస్యలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. దంత సంరక్షణ సక్రమంగా ఉంటే జీర్ణవ్యవస్థ బాగుంటుందన్నారు. దంతాలు దృఢంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు వివరించారు. ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన ఉండాలి: మురళీకృష్ణ

తెనాలి, మారీసుపేట జనవరి 31: ప్రతి ఒక్కరూ కుష్ఠు వ్యాధిపై అవగాహన ఉండాలని తెనాలి ప్రోగ్రాం ఆఫీసర్ తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం అన్నారు. బుధవారం పినపాడు సచివాలయం-1లో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల, డాక్టర్లు పి.హర్షవర్ధన్, వి.లిఖిత, టీ వినిల్‌లు పాల్గొన్నారు. జనరల్ ఓపీ 89, గైనకాలజిస్టు ఓపీ 60, జనరల్ మెడిసన్ ఓపీ 103, ఆప్తొమెట్రీషియన్ ఓపీ 78 మందిని పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అనంతరం కుష్ఠు వ్యాధి, మలేరియాపై అవగాహనా ర్యాలీని డీపీఎం జంగం శ్యామ్ నిర్వహించారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ పెదలంక లక్ష్మీలావణ్య, యయల్ బాలచంద్రమౌళి, ఆస్త్రాల్మిక్ ఆఫీసర్ వినోద్, ఉమాకాంత్, వి.పున్నారెడ్డి, నవీద్, అరుణ, సునీత, సుశాంతి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలి, మారీసుపేట జనవరి 31: స్థానిక శివాజీచౌక్‌లోని కాళీమాత దేవస్థానం వద్ద బుధవారం దేవస్థానం కమిటీ చైర్మన్, టీడీపీ మాజీ కౌన్సిలర్ గుమ్మడి రమేష్ జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ 4వ వార్డు కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని కాళీ మాతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.చంద్రయ్య శీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దగ్ధమైన పంటల వివరాలు అందించండి

తెనాలి మారీసుపేట, జనవరి 31: దుగ్గిరాలలో శుభమ్ మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పసుపు, ఇతర పంటలు నిల్వచేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు. అగ్ని ప్రమాదానికి పసుపు పంటను నష్టపోయిన రైతులు కోల్డ్ స్టోరేజ్‌లో పంటకు నిల్వకు సంబంధించి అందించిన బాండ్లు, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ లోన్, బీమా (నకలు కాపీ) మొదలైన వివరాలతో తెనాలి, దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు ఆయా మార్కెట్ కార్యదర్శులకు సంబంధిత పత్రాలు వారం రోజుల వ్యవధిలో అందించాలని తెలిపారు. వాటి వివరాలను బట్టి నష్టపరిహారం అందేలా చర్యలుంటాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు రైలుపేట దుగ్గిరాల ఫోన్ నెంబరు 9182361223, తెనాలి వ్యవసాయమార్కెట్ కార్యదర్శి 9182361217 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

నిజాయితీగా పని చేసే వారికి తగిన గుర్తింపు

● ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి అర్బన్, జనవరి 31: నిజాయితీగా ప్రజలకు సేవలు అందించే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. బుధవారం పదవీ విరమణ చేసిన ఎఎస్ఐ వాకా రామకోటేశ్వరరావును శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. కబడ్డీ క్రీడాకారునిగా రాణిస్తూ 40ఏళ్ల పాటు పోలీసు శాఖలో సేవలు అందించారని చెప్పారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని, అందరిని చదివించేందుకు ఆయన ఆశయంగా పెట్టుకుని పనిచేస్తున్నారని అభినందించారు. అక్కిదాసు కిరణ్‌కుమార్, తాడిబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న వైసీపీ నాయకులు: టీడీపీ

పొన్నూరు టౌన్, జనవరి 31: రా కదలి రా సభకు వచ్చిన జనాన్ని చూసి మతి భ్రమించిన వైసీపీ నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని ఏఎంసీ మాజీ డైరెక్టర్ చెలంశెట్టి సీతారామయ్య ధ్వజమెత్తారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీతారామయ్య మాట్లాడుతూ ప్యాకేజి నాయకుడు కోట శ్రీనివాసరావు మాటలు చూస్తే హాస్యాస్పదంగా ఉందన్నారు. నిన్న మొన్నటి దాకా టీడీపీలో చేరుతానని మంతనాలు ఆడిన కోట శ్రీనివాస్ ఏ ప్యాకేజి తీసుకొని రోశయ్యకు వంత పాడుతున్నాడని విమర్శించాడు. టీడీపీలో జడ్పీటీసీగా అవకాశం ఇచ్చి కోట శ్రీనివాస్‌ను గెలిపించిందని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. శ్రీనివాస్ అక్రమాలపై నరేంద్ర కుమార్ ప్రశ్నించినందుకే పార్టీని వీడిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. మునిపల్లె సొసైటీలో ఆయన చేసిన అక్రమాల చిట్టా తమ దగ్గర ఉందన్నారు. రైతులకు ప్రభుత్వం గోనె సంచులు ఇస్తే వాటిని అమ్ముకొని తిన్నది మీరు కాదా అన్ని ప్రశ్నించారు. రైతులకు వచ్చిన 3 లారీల యూరియా నల్ల బజార్‌కు తరలించి అమ్ముకున్నారని ఆరోపించారు. రైతులకు సేవ చేయాల్సిన సొసైటీ ప్రెసిడెంట్ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు పొన్నూరు వచ్చి రాజకీయ వ్యాపారాలు చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కాపు సంఘం పేరుతో కులాల కుంపట్లు రగిల్చి చలికాచుకునే నీచ సంస్కృతి వైసీపీ నాయకులదిని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు మాట్లాడుతూ ఎమ్మెల్యే రోశయ్య తీరు దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. నరేంద్ర కుమార్‌ను విమర్శించే స్థాయి అర్హత వైసీపీకి ఉందా అన్ని ప్రశ్నించారు. 700 ఎకరాలో అక్రమ మైనింగ్ చేసి దోచుకున్న చరిత్ర అయినదన్నారు. అయన బెదిరింపులతో జీబీసీ రోడ్డులోని భవన యజమానులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే వెనక్కి తిరిగి చూసుకుంటే మైనార్టీల అనుమానస్పద మరణాలు, దళితుడైన బర్న బాసు హత్య బయటపడతాయన్నారు. భవనారాయణ స్వామి ఆలయ భూములను కబ్జా చేయాలన్ని చూస్తున్నారని ఆరోపించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సైఫుల్లా ముస్లింలను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఆర్యవైశ్య నాయకుడు బోండ సాంబశివరావు వద్ద నుంచి కేబుల్ టీవిని లాక్కుంది మీ నాన్నే కదా అన్ని ప్రశ్నించారు సైఫుల్లా ఇంటికి వెళ్లే మార్గంలో ముస్లిం వ్యక్తికి చెందిన షాపును ధ్వంసం చేసి రోడ్డు పేరుతో స్థలాన్ని కబ్జా చేశారన్నారు. పట్టణ ప్రధాన కూడలిలో ఉన్న యాసిన్ ప్లాజా స్థలం కూడా పేదల పట్టాలను దౌర్జన్యంగా లాకొని కట్టిందేనని ఆరోపించారు. షేక్ కార్పొరేషన్ చైర్మన్‌గా సైఫుల్లా తండ్రి ఎంత మంది ముస్లింలకు మేలుచేసారో, డైరెక్టర్‌గా నువ్వు సైఫుల్లా ముస్లింలకు రుణాలు, ఉపాధి కల్పించారో వెల్లడించాలన్నారు. పేద ముస్లింల జీవితాలను నాశనంచేసిన వాళ్లు ముస్లింల సంక్షేమం గురించి విమర్శిస్తున్నారన్నారు. మహిళా నాయకురాలు పూలవరపు రత్నకుమారి మాట్లాడుతూ తమ నాయకుడు నరేంద్ర కుమార్ గురించి అవాకులు, చవాకులు పేలితే దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు. పొన్నూరు దళిత వాడలోకి వెళ్లితే మా నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చేసిన అభివృద్ధి కనపడుతుందని ఎమ్మెల్యే రోశయ్యకు, వైసీపీ నాయకులకు సూచించారు.

కొనసాగుతున్న అన్న క్యాంటీన్లు



అన్నదానంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

తెనాలి, మారీసుపేట జనవరి 31: పట్టణంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. స్థానిక మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో, శివాజిచౌక్‌లోని అన్న క్యాంటీన్‌లలో బుధవారం పావులూరి కృష్ణచౌదరి వర్ధంతి సందర్భంగా పావులూరి కృష్ణచౌదరి కన్వెన్షన్ హాల్ మాజమాన్యం సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్.సాంబశివరావు, కె.రమేష్, జి.రమేష్, ఎం.కోటేశ్వరరావు, వి.శివప్రసాద్, ఎ.వెంకటేశ్వరావు, జి.ప్రసాద్, ఎం.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల అవకతవకలపై వెనిగండ్ల సర్పంచికి షోకాజ్ నోటీసు

● పంచాయతీ చెక్ పవర్ డీఎల్‌పీవోకి అప్పగింత

పెదకాకాని, జనవరి 31: పెదకాకాని మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామ వైసీపీ సర్పంచ్ వేల్పుల శ్రావణికి షోకాస్ నోటీస్ జారీచేస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు బుధవారం జారీచేశారు. పంచాయతీకి సంబంధించిన చెక్ పవర్ బాధ్యత గుంటూరు డీఎల్‌పీవో లక్ష్మణరావుకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ తరపున గ్రామానికి చెందిన వేల్పుల శ్రావణి సర్పంచి మూడు ఓట్లతో గెలిచారు. వాస్తవానికి రీకౌంటింగ్‌లో ఆమె గెలిచినట్లుగా అధికారులు నిర్ధారించారు. పంచాయతీ 14మంది వార్డు మెంబర్లు ఉండగా అందులో పదిమంది టీడీపీ బలపరిచినవారు గెలుపొందారు. అయితే ఉప సర్పంచ్‌గా కొండమడుగుల వెంకటరెడ్డిని ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రావణి గడిచిన రెండేళ్లలో పంచాయతీలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ... తీర్మానాలు లేకుండా, ఉన్నతాధికారుల అనుమతులు తీసుకోకుండా పెద్దఎత్తున నిధులను డ్రా చేసి... దుర్వినియోగం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. వీటిపై గుంటూరు డీపీవో విచారించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. నివేదిక పరిశీలించిన అధికారులు సర్పంచి శ్రావణికి షోకాజ్ నోటీస్ జారీచేసి, పంచాయతీకి సంబంధించిన చెక్ పవర్‌ను గుంటూరు డీఎల్‌పీవో లక్ష్మణరావుకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రైలు నుంచి జారిపడి యువకుడు మృతి

తెనాలి క్రైం, జనవరి 31: రైలు నుంచి జారిపడి పూణెకు చెందిన యువకుడు మృతి చెందినట్లు తెనాలి రైల్వే పోలీసులు తెలిపారు. తెనాలి-విజయవాడ ప్రధాన రైలు మార్గంలో కొలనుకొండ రైల్వే బ్రిడ్జి సమీపంలో బుధవారం గుర్తు తెలియని మృతదేహం ఉందని సమాచారంతో వెళ్ళి పరిశీలించారు. మృతుని వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా మృతుడు మహారాష్ట్రలోని పూణె ప్రాంతానికి చెందిన అశిదల్ హుక్ లాస్కర్ (24)గా గుర్తించారు. కదులుతున్న రైలు నుంచి జారిపడి మృతిచెంది ఉంటాడని రైల్వే పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

నేడు అన్నవరం ఫీడర్ పరిధిలో విద్యుత్ నిలిపివేత: ఏఈ

కొల్లిపర, జనవరి 31: కొల్లిపర మండలం అన్నవరం పీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు నిమిత్తం గురువారం విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర సబ్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో తూములూరు, హనుమాన్‌పాలెం, బొమ్మువానిపాలెం, అన్నవరం, అన్నవరంగౌడపాలెం గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలియజేశారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు దృష్టి

పొన్నూరుటౌన్, జనవరి 31: గ్రామాలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య తెలిపారు. మండల పరిధిలోని చిన్న ఇంటికంపాడులో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే రోశయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అశ్రుతాంజలి



జననం: 21-04-1969

కీ॥శే॥ కన్నెగంటి వేణుప్రసాద్ గారు

(కీ॥శే॥ ఆంజనేయులు గారి "ద్వితీయ" పుత్రుడు)

మరణం: 20-01-2024

మంచికి మారుపేరుగా నిలిచి, సహృదయంతో స్నేహశీలిగా, మా అందరికి ఆదర్శప్రాయుడై నిలిచి ప్రేమ ఆప్యాయత అనురాగాలను పంచి, మా భవిష్యత్తుకు బంగారు బాటవేసిన మీరు భౌతికంగా భగవంతుని దివ్య సన్నిధికి చేరుకున్నారు. మీ పవిత్రాత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో...

భార్య : హిమబిందు

కుమార్తెలు : స్రవంతి, సాహితి

పెద్దకర్మ : ఈ రోజు 01-02-2024 గురువారం, నడిగూడెం (సూర్యాపేట జిల్లా) లోని మా స్వగృహము నందు జరుపబడుచున్నది.